RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com
LGTV
ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,275 | పేజీలు -12 | శుక్రవారం - 30 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..
వెనక్కి తగ్గేది లేదన్న ఖర్గే

- రామ్‌లీలా మైదానంలో భారీ కార్యక్రమం
- నిరసన వాయిదా ఉండదన్న మల్లికార్జున ఖర్గే
- ఎస్ఐఆర్‌లో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాల ఆరోపణ
- పండుగల సీజన్ దృష్ట్యా వాయిదా కోరిన వ్యాపార సంఘాలు

రామ్‌లీలా మైదానానికి తరలిరండి..
విద్యార్థులకు రాహుల్ గాంధీ విజ్ఞప్తి

ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఈ ఉద్యమం అని వెల్లడి
ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన కార్యక్రమం కాదని స్పష్టం

మహారాష్ట్రలో బీజేపీకి షాక్.. సీఎం ఫడ్నవీస్ సొంత ప్రాంతంలో కాంగ్రెస్ విజయం!

నాగ్‌పూర్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ విజయం
బీజేపీ అభ్యర్థిపై అభిజిత్ వంజారి 3,271 ఓట్ల ఆధిక్యంతో గెలుపు
మహారాష్ట్రలో ఐదు స్థానాల్లో మహా వికాస్ అఘాడీకి మూడు సీట్లు

నవంబర్ 2న హైదరాబాద్‌లో
బీజేపీ మహా పాదయాత్ర

- అమిత్ షా రాకతో మారుతున్న ప్లాన్!
- అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరు
- ట్యాంక్‌బండ్ మార్గంపై పునరాలోచన
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ పరిశీలన
- పాదయాత్రతో పాటు భారీ సభకు యోచన

హైదరాబాద్: హైదరాబాద్‌లో నవంబర్ 2న నిర్వహించనున్న బీజేపీ మహా పాదయాత్రకు సంబంధించి పార్టీ కీలక మార్పుల దిశగా ఆలోచిస్తోంది. మిగతా..2లో

ఢిల్లీలో ఆటంకాలు.. హైదరాబాద్‌లో పాదయాత్రలా?
ఎన్ని లక్షల మందికైనా ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ అందిస్తాం

- ★ త్వరలో 15 వేల ఉద్యోగాల భర్తీ
- ★ ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం
- ★ దీపావళిలోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల తీపి కబురు
- ★ 'పీఎస్ఆర్ యువ నేస్తం'పేరిట ఉచిత ఆన్‌లైన్ శిక్షణ ప్రారంభం
- ★ నిరుద్యోగ యువతకు ఏడాది పాటు ఉచిత శిక్షణ

హైదరాబాద్: ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు గతంలో తమ పాలనలో అనుసరించిన విధానాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని పొంగులేటి అన్నారు. గతంలో నిరసనలు, ధర్నాలకు అవకాశం లేకుండా ఇందిరాపార్క్‌లో ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన వారే ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్నాచౌక్‌ను పునరుద్ధరించి, ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. నవంబర్ 2న హైదరాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాదయాత్రపై స్పందిస్తూ.. ఢిల్లీలో నిరసనలకు ఆటంకాలు కల్పిస్తూ, తెలంగాణలో పాదయాత్రలు మిగతా..2లో

ఎంపీటీసీ ఏకగ్రీవాల్లో కూటమి ప్రభంజనం..
పులివెందులలో క్లీన్‌స్వీప్

స్థానిక పోరులో అధికార కూటమికి భారీ ఆధిక్యం
రాష్ట్రవ్యాప్తంగా 2,043 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం
ఏకగ్రీవాల్లో 95 శాతం స్థానాలు కూటమి కైవసం
జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో వైసీపీకి చుక్కెదురు
ఏకగ్రీవాలతోనే 130 మండల పరిషత్‌లు కూటమి ఖాతాలో

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) ఎన్నికల్లో అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఏకగ్రీవాల్లో ప్రభంజనం సృష్టించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం రాత్రి ఏకగ్రీవమైన ఎంపీటీసీల వివరాలను మిగతా..2లో

అర్నబ్ తుపాను అనంతర చర్యలు.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!

ఏపీలో పెట్టుబడులకు చైనా సంస్థ ఆసక్తి..
వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్

సోషల్ మీడియా ద్వారా మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లిన నిపుణుడు
వెంటనే స్పందించి అధికారులను రంగంలోకి దించిన లోకేశ్
రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానమే కారణమన్న నిపుణులు

'ఎప్పుడూ చూడని దారుణాలు బాబు ప్రభుత్వంలోనే చూస్తున్నాం'

నామినేషన్లలోనే రిగ్గింగ్ చేశారు..
మాఫియా ముఠా మాదిరిగా చంద్రబాబు ప్రభుత్వం..
ఆధారాల సేకరణ చాలా ముఖ్యం..
పోలింగ్ కేంద్రాల దగ్గర అప్రమత్తంగా ఉండండి
ఇకపై మరింత జాగ్రత్తలు తీసుకోవడం అవసరం

తాడేపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియలో కూటమి ప్రభుత్వం

కొందరు తుపాను హెచ్చరికలను ఎగతాళి చేశారు..
తర్వాత వాస్తవం తెలుసుకున్నారు
బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా

- అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే
- రెండు రోజుల్లో 100% విద్యుత్ పునరుద్ధరణే లక్ష్యమని ప్రకటన
- రూ.4600 కోట్ల ప్రాథమిక నష్టం జరిగిందని కేంద్రానికి నివేదిక

అమరావతి: "తుపానును మనం పూర్తిగా నివారించలేం. కానీ, మనకు ఉండే ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాలి. అర్నబ్ తుపానును సమర్థవంతంగా ఎదుర్కొని ఎవరికీ ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత తీసుకుంటాను" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'అర్నబ్' తుపాను సృష్టించిన బీభత్సం నేపథ్యంలో గురువారం ఆయన కృష్ణా, పశ్చిమ గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఏరియల్ సర్వే మిగతా..2లో

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..
తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

- కరవు పరిస్థితులను చంద్రబాబు గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్
- అక్కడ లేని కరవు తెలంగాణలో ఎందుకుందని ప్రభుత్వంపై విమర్శ
- కొండా సురేఖ ఏం చెప్పారో పూర్తిగా చూడలేదని వెల్లడి

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత మిగతా..2లో

కొండా సురేఖ బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- గతంలో కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న కొండా సురేఖ
- వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే సరిపోదన్న ప్రవీణ్ కుమార్
- టామ్‌కామ్ సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శ

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి
www.localguidenews.com

మహారాష్ట్రలో బీజేపీకి షాక్..
సీఎం ఫడ్నవీస్ సొంత ప్రాంతంలో కాంగ్రెస్ విజయం!

మహారాష్ట్ర: మహారాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాగ్‌పూర్ ఫలితం బీజేపీకి గట్టి ఎదురుదెబ్బగా మారింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సొంత ప్రాంతంలోనే కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడంతో రాజకీయంగా చర్చ మొదలైంది. ఫలితాలు పూర్తిగా వెలువడకముందే కాంగ్రెస్‌పై విమర్శలు చేసిన బీజేపీ నేతలకు ఈ గెలుపు సమాధానంగా మారింది. ప్రధాని మోదీ పోస్టును ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేతలు ఎదురుదాడికి దిగారు. రాష్ట్రంలో ఐదు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ మూడు స్థానాలను గెలుచుకుంది. అధికార మహాయుతి కూటమి రెండు స్థానాలకే పరిమితమైంది. నాగ్‌పూర్ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అభిజిత్ వంజారి విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి సుధాకర్ కోహ్లేను 3,271 ఓట్ల తేడాతో ఓడించారు. ఓట్ల లెక్కింపు 40 గంటలకు పైగా సాగిన తర్వాత గురువారం ఫలితం వెలువడింది. బీజేపీకి సంప్రదాయంగా బలమైన స్థానంగా ఉన్న నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ గెలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఫడ్నవీస్‌తో పాటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రచారం చేసినా బీజేపీకి ఓటమి తప్పలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం సామాజిక మాధ్యమాల్లో వ్యంగ్యంగా స్పందించారు. నాలుగు రాష్ట్రాల్లో 28 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని సీట్లు గెలిచిందో ఊహించాలంటూ ప్రశ్నించారు. అయితే నాగ్‌పూర్ ఫలితం కాంగ్రెస్‌కు ఊరటనిచ్చింది. మోదీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించేందుకు కాంగ్రెస్‌కు అవకాశం లభించింది. ఫలితాలు పూర్తిగా రాకముందే కాంగ్రెస్ సున్నా సీట్లకే పరిమితమైందంటూ ఫడ్నవీస్ చేసిన పోస్టును ఆయన తొలగించారని మహారాష్ట్ర కాంగ్రెస్ విమర్శించింది. ఆయన పోస్టు స్క్రీన్‌షాట్‌ను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. తొందరపడి చేసిన వ్యాఖ్యలు చివరకు ఇబ్బందికరంగా మారాయని ఎద్దేవా చేసింది. 2029లో మహారాష్ట్ర ప్రజలు మరింత గట్టి రాజకీయ షాక్ ఇస్తారని హెచ్చరించింది. నాగ్‌పూర్‌లో ఫడ్నవీస్ స్వయంగా ప్రచారం చేసినా బీజేపీ ఓడిపోవడాన్ని ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ప్రస్తావించారు. బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించడం వల్లే ఈ ఫలితం వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అయితే ఈవీఎంలపై ప్రతిపక్షాలు గతంలో చేసిన ఆరోపణలను బీజేపీ, ఎన్నికల సంఘం ఖండించాయి. మరోవైపు, తన పార్టీ అభ్యర్థి ఓటమిపై ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ స్పందించారు. పార్టీ ప్రాధాన్యాలు, సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఎంపీటీసీ ఏకగ్రీవాల్లో కూటమి ప్రభంజనం..
పులివెందులలో క్లీన్‌స్వీప్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) ఎన్నికల్లో అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఏకగ్రీవాల్లో ప్రభంజనం సృష్టించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం రాత్రి ఏకగ్రీవమైన ఎంపీటీసీల వివరాలను వెల్లడించింది. మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను 1,985 స్థానాలు ఏకగ్రీవమైనట్లు ఎస్ఈసీ తెలిపింది. వీటిలో సింహభాగం కూటమి ఖాతాలోకే చేరాయి. మరో 58 ఎంపీటీసీ స్థానాలు కూడా కూటమి పరం కానున్నాయని అంచనా వేస్తున్నారు. మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను 20.78 శాతం, అంటే 2,043 స్థానాల ఏకపక్షంగా ముగిశాయి. వీటిలో అధికార కూటమి ఏకంగా 1,934 స్థానాలను (94.66 శాతం) కైవసం చేసుకుంది. ఇందులో టీడీపీ 1,781, జనసేన 101, బీజేపీ 52 స్థానాలను దక్కించుకున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ కేవలం 93 స్థానాలకే పరిమితం కాగా, ఇతరులు 16 చోట్ల విజయం సాధించారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై కూటమి భారీ ఆధిక్యం సాధించింది. జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలోని 7 మండలాల్లోని 65 ఎంపీటీసీ స్థానాలకు గాను, 64 స్థానాలను కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. అలాగే, కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న 413 స్థానాలకు గాను కూటమి 338 స్థానాలు సాధించగా, వైసీపీ కేవలం 9 స్థానాలకే పరిమితమైంది. పల్నాడు జిల్లాలోనూ ఇదే హవా కొనసాగింది. అక్కడ 419 స్థానాలకు గాను 382 ఏకగ్రీవం కాగా, వాటిలో అత్యధికం కూటమికే దక్కాయి. ఈ ఏకగ్రీవ ఫలితాలతో రాష్ట్రంలోని 659 మండల పరిషత్‌లలో సుమారు 130 పరిషత్‌లు పోలింగ్ జరగకుండానే కూటమి ఖాతాలో చేరనున్నాయి. కాగా, కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో టీడీపీ, వైసీపీ మధ్య కుదిరిన అవగాహన మేరకు కొన్ని స్థానాలను పంచుకున్నట్లు సమాచారం.

ఏపీలో పెట్టుబడులకు చైనా సంస్థ ఆసక్తి..
వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్

అమరావతి: చైనాకు చెందిన ఒక ఎలక్ట్రానిక్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో తన తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరచడంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ఈ విషయం తన దృష్టికి రాగానే అధికారులను అప్రమత్తం చేశారు. చైనా సోర్సింగ్, లాజిస్టిక్స్ రంగ నిపుణుడు ప్రావిన్ గణేశన్ బుధవారం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దక్షిణ భారతదేశంలో అసెంబ్లీ, ప్రొడక్షన్ లైన్ ఏర్పాటు కోసం షెన్‌జెన్‌కు చెందిన ఒక ఎలక్ట్రానిక్స్ సంస్థ తనను సంప్రదించిందని ఆయన పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో, అనుమతులను వేగంగా మంజూరు చేయడంలో, సులభతర వాణిజ్యంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని తాను ఆ సంస్థకు సూచించినట్లు వివరించారు. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్‌ను ట్యాగ్ చేస్తూ, #ChooseAP, #ChooseSpeedChooseAP అనే హ్యాష్‌ట్యాగ్‌లను ఆయన జత చేశారు. సదరు పోస్ట్‌పై లోకేశ్ తక్షణమే స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై మీరు ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు" అని బదులిస్తూ.. రాష్ట్రంలో పెట్టుబడులకు సింగిల్ విండో విధానం ద్వారా సేవలందించే ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఏపీ - ఈడీబీ) అధికారులను వెంటనే రంగంలోకి దించారు. సదరు కంపెనీ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు.

ఢిల్లీలో ఆటంకాలు.. హైదరాబాద్‌లో పాదయాత్రలా?

హైదరాబాద్: ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు గతంలో తమ పాలనలో అనుసరించిన విధానాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని పొంగులేటి అన్నారు. గతంలో నిరసనలు, ధర్నాలకు అవకాశం లేకుండా ఇందిరాపార్క్‌లో ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన వారే ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్నాచౌక్‌ను పునరుద్ధరించి, ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. నవంబర్ 2న హైదరాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాదయాత్రపై స్పందిస్తూ.. ఢిల్లీలో నిరసనలకు ఆటంకాలు కల్పిస్తూ, తెలంగాణలో పాదయాత్రలు చేపట్టాలని బీజేపీ నాయకులు భావించడం ఏమిటని ప్రశ్నించారు. 'సర్‌'పై సమగ్ర పునఃపరిశీలన జరిపి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నవంబర్ 1న ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి పిలుపునిచ్చాయని, దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రైలు బోగీలు కేటాయించాలని కోరినా కేంద్రం అనుమతులు ఇవ్వడం లేదని విమర్శించారు. రైల్వే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ సొత్తు కాదని, భారత ప్రజల ఆస్తి అని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మరో 15 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు నోటిఫికేషన్లు వెలువడనున్నాయని తెలిపారు. ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. లక్షలాది నిరుద్యోగులకు ఉచితంగా ఆన్‌లైన్ శిక్షణను ఇప్పించడానికి 'పీఎస్ఆర్ యువ నేస్తం'కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన జన్మ దినం సందర్భంగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 'పీఎస్ఆర్ యువ నేస్తం'పేరిట అమలు చేస్తున్న ఆన్‌లైన్ శిక్షణను పొంగులేటి సచివాలయంలో ప్రారంభించి మాట్లాడారు. 'పీఎస్ఆర్ యువ నేస్తం'ద్వారా ఎన్ని లక్షల మందికైనా ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ అందిస్తామని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు, శిక్షణ ఖర్చులు, దూరప్రాంతాల సమస్యలు యువత లక్ష్య సాధనకు అడ్డంకులు కాకూడదనే ఉద్దేశంతోనే ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతిష్ఠాత్మక ఆరోస్ ఎగ్జామ్స్ సంస్థ సహకారంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఏడాది పాటు ఈ ఉచిత శిక్షణ ఉంటుందని చెప్పారు. 2014లో తాను ఎంపీగా ఎన్నికైన తర్వాత 2016లో ఖమ్మం ప్రాంతంలో నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని, 462 మంది వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించారని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సందర్భంలో పాత్రికేయుల ఇళ్ల స్థలాల అంశం చర్చకు వచ్చిందని పొంగులేటి తెలిపారు. వచ్చే దీపావళిలోగా ఈ సమస్యను పరిష్కరించేందుకు సీఎం అంగీకరించారని చెప్పారు. దీనిపై జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పుట్టినరోజున తమకు శుభవార్త వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, శిక్షణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీకి డబుల్ కష్టాలు.. సాధారణ స్థితి వచ్చేవరకు విశ్రమించొద్దు

అమరావతి: అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈరోజు ఉదయం జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనేంత వరకు అధికార యంత్రాంగం విశ్రమించవద్దని ఆయన మరోసారి స్పష్టం చేశారు. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను ఇవాళ అందిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "తుపాను సమయంలో అధికార యంత్రాంగం అద్భుతంగా పనిచేసింది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించగలిగాం. ఇప్పుడు పునరుద్ధరణ పనులపై దృష్టి సారించాలి. రేపటిలోగా తుపాను ప్రభావిత ప్రాంతాలన్నింటిలో విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి. ఎక్కడైనా రోడ్లపై చెట్లు, చెత్తాచెదారం ఉంటే తక్షణమే తొలగించాలి" అని ఆదేశించారు. నష్టపరిహారం చెల్లింపునకు సంబంధించి ఇప్పటికే జీవో జారీ చేశామని, పంట నష్టం మినహా మిగిలిన బాధితులందరికీ పరిహారం అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రం ప్రస్తుతం రెండు రకాల విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి విశ్లేషించారు. "ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు వేసుకోలేని దుస్థితి ఉంది. మరోవైపు, కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అర్నబ్ తుపాను కారణంగా వేసిన పంటలు, ఉద్యాన తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ రెండింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను ఆదుకోవాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా రైతులను ఆదుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు నొక్కి చెప్పారు. "నీట మునిగిన పంటలను ఏ మేరకు కాపాడగలమో చూడాలి. దీనిపై వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులతో కలిసి అధ్యయనం చేయాలి. పంట మట్టిపాలు కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలి. పడిపోయిన కొబ్బరి చెట్లు సహా ఇతర ఉద్యాన పంటల మొక్కలను తిరిగి నాటే అవకాశాలు ఉన్నాయేమో పరిశీలించాలి" అని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రైతులకు వాటిల్లిన నష్టాన్ని భర్తీ చేసేందుకు వివిధ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని, పంట నష్టం అంచనాలను వేగంగా పూర్తి చేసేందుకు టెక్నాలజీని వినియోగించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం ద్వారా వారి సహకారం పొందాలని ఆయన పేర్కొన్నారు.

'ఎప్పుడూ చూడని దారుణాలు బాబు ప్రభుత్వంలోనే చూస్తున్నాం'

తాడేపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియలో కూటమి ప్రభుత్వం సృష్టించిన అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్ కేంద్రాలను ఆక్రమించడం తొలిసారిగా చూస్తున్నామని, నామినేషన్ల సమయంలోనే అనేక దారుణాలు జరిగాయని ఆయన ధ్వజమెత్తారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పార్టీ పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందనే విషయాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు వైఎస్ జగన్ గుర్తు చేశారు. గురువారం, అక్టోబర్ 29వ తేదీ) తాడేపల్లిలో స్థానిక సంస్థల ఎన్నికల అంశానికి సంబంధించి పార్టీ జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో-ఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు వైఎస్ జగన్. దీనిలో భాగంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారాయన.

నామినేషన్లలోనే రిగ్గింగ్ చేశారు..

'నామినేషన్ల పరంగా జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకోవాలి. దీనికోసం పార్టీపరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎప్పుడూ చూడని దారుణాలు చంద్రబాబు ప్రభుత్వంలో చూస్తున్నాం. నామినేషన్ల సమయంలోనే ఇన్ని దారుణాలు జరిగాయి. నామినేషన్ కేంద్రాలను ఆక్రమించడం తొలిసారిగా చూస్తున్నాం. నామినేషన్లలోనే రిగ్గింగ్ చేయడం చూశాం. అభ్యర్థులపై దాడులు చేశారు. పోలీసుల అండదండలతో ఈ దాడులు జరిగాయి. రిటర్నింగ్ ఆఫీసర్లు చంద్రబాబే ఏజెంట్లుగా పనిచేశారు. నామినేషన్ పత్రాల్లోని సర్టిఫికెట్లనే ఆర్వోలే చింపేయడం, తొలగించారు. ఫోర్జరీ సంతకాలు చేసి నామినేషన్ పత్రాలను విత్‌డ్రా చేయించారు. బి-ఫారాలను ఆర్వోలే మాయం చేశారు. బహుశా ఇలాంటివి ఎప్పుడూ మనం చూసి ఉండం.

మాఫియా ముఠా మాదిరిగా చంద్రబాబు ప్రభుత్వం..

ఇన్ని దారుణాలు చేసి ఏకగ్రీవాల పేరుతో గెలిచామని చెప్పుకోవడం వీరికే చెల్లింది. ఓసీలకు బీసీ సర్టిఫికెట్లు ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం ఒక మాఫియా ముఠా మాదిరిగా పనిచేస్తోంది. నామినేషన్లు వేయడం, ఓటు వేయడం ప్రజాస్వామ్యంలో కీలక హక్కులు. దశాబ్దాల తరబడి హక్కులు అనుభవిస్తున్న భూములను లాగేసుకుంటున్నారు. ఇక ఈ మాఫియా కొనసాగితే.. రేపు ప్రజల ఆస్తులను కూడా లాక్కుంటారు. ఆస్తి పత్రాలు చింపేసి, ఆ ఆస్తులు తమవే అనేపరిస్థితులు వస్తాయి.

చంద్రబాబు పోలీసులను అడ్డగోలుగా వాడుకుంటున్నారు. పోలీసులు, ఆర్వోలు చంద్రబాబు కనుసైగల్లో పనిచేస్తున్నారు. నవంబర్ 1 న, నవంబర్ 5న జరిగే ఎన్నికల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. ఏజెంట్లు అనుసరించాల్సిన విధానంపై ఓరియెంటేషన్ ఇవ్వాలి. వాళ్లు సమర్థవంతంగా తమ విధులను, బాధ్యతను నిర్వర్తించేలా వారిని సన్నద్ధంచేయాలి.

ఆధారాల సేకరణ చాలా ముఖ్యం..

తప్పులు జరిగితే వాటి ఆధారాల సేకరణ కూడా చాలా ముఖ్యం. నామినేషన్ల సమయంలోనే చంద్రబాబు దారుణాలు చేసిన నేపథ్యంలో రేపు పోలింగ్ సమయంలో రిగ్గింగ్‌కు కూడా వెనకడుగు వేయడు. స్ట్రాంగ్ రూంల్లో బ్యాలెట్ బాక్సులను మార్చడానికి, కౌంటింగ్ సెంటర్లను ఆక్రమించడానికి చంద్రబాబు వెనకడుగు వేయడు. వీటిపై సాక్ష్యాలు, ఆధారాల సేకరణ చాలా ముఖ్యం. వీడియో ఆధారాలు చాలా ముఖ్యం. సీసీ కెమెరాలు పెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కాని, సీసీ కెమెరాలు పెట్టకుండా ఎస్ఈసీ చంద్రబాబుతో కాంప్రమైజ్ అయ్యింది. సాధ్యమైనంతవరకూ చంద్రబాబు చేసే ప్రతి తప్పుపైనా ఆధారాలు సేకరించాలి. వీడియో ఆధారాలు కూడా చాలా ముఖ్యం.

పోలింగ్ కేంద్రాల దగ్గర అప్రమత్తంగా ఉండండి

మన ఓటర్లను పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకు రండి. మన పార్టీ కమిటీలన్నీ క్రియాశీలకంగా పనిచేయాలి. జిల్లా అధ్యక్షులు ప్రతిరోజూ రెండుసార్లు అసెంబ్లీ కో-ఆర్డినేటర్లతో రివ్యూ చేయాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి రండి. లీగల్ సెల్ ద్వారా అన్నిరకాల చర్యలు తీసుకోండి. పార్టీ జిల్లా అధ్యక్షులు పూర్తి పర్యవేక్షణ చేయాలి. నామినేషన్ల విషయంలోనే ఇన్ని దారుణాలు చేసినవారు రేపు అన్నిరకాల దారుణాలకూ దిగుతారు. ఆ దారుణాల కొనసాగింపు ఈ ఎన్నికల్లో ఉంటుంది. సీసీ కెమెరాలు పోలింగ్ కేంద్ర పెట్టేలా చూడండి.వీలైతే ప్రైవేటుగా పెట్టేలా తగిన చర్యలు తీసుకోండి. అసెంబ్లీ కో-ఆర్డినేటర్ వీటిని ఎదుర్కోవడానికి అన్నిరకాలుగా సిద్ధంగా ఉండాలి. జిల్లా అధ్యక్షులు దళపతులు, ఎన్నికలను దగ్గరుండి నడిపించండి. రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్లమెంటు, అసెంబ్లీ అబ్జర్వులు జిల్లా అధ్యక్షులతో కలిసి పనిచేయాలి.

ఇకపై మరింత జాగ్రత్తలు తీసుకోవడం అవసరం

మనం చంద్రబాబు నాయుడు లాంటి రాక్షసుడితో యుద్ధం చేస్తున్నాం. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగే అవకాశాల్లేవని ఇదివరకు జరిగిన ఘటనలే నిరూపిస్తున్నాయి. అందుకనే ఇకపై మరింత జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. నామినేషన్ల ఘట్టంలో జరిగిన ఘటనలకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలు కూడా సేకరించడం విస్మరించవద్దు. వీటిపై తప్పకుండా న్యాయపోరాటం చేయాలి. వీటి ఆధారంగానే భవిష్యత్తులో లోతైన విచారణ జరగుతుంది. తప్పులు చేసిన వాళ్లు తప్పనిసరిగా బోనులో నిలబడాలి. శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వడ్డీతో సహా వారికి చెల్లింపులు చేయాలి' అని స్పష్టం చేశారు.

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..
తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు. ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. 'నిజం నిలకడ మీద తేలుతుంది' అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక పత్రిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. మున్ముందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు. కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

కొండా సురేఖ బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల విషయంలో మాజీ మంత్రి కొండా సురేఖ షరతులు లేకుండా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సురేఖ తన వ్యాఖ్యలను కేవలం వెనక్కి తీసుకుంటే సరిపోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌పై తన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవి కావని, వాటిని వెనక్కి తీసుకుంటున్నానని కొండా సురేఖ తాజాగా చేసిన ప్రకటనపై ప్రవీణ్ కుమార్ స్పందించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అలాంటి వ్యాఖ్యలు చేయడం నేరమని, ఆమె మాటలు తెలంగాణ మహిళల, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశాయని ఆరోపించారు. కేటీఆర్ పెద్ద మనసుతో కోర్టుకు వెళ్లారని, వాస్తవానికి ఆమెపై క్రిమినల్ కేసు పెట్టాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో హరీశ్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లకు కూడా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఇదే సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామిపై ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన టామ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. జర్మనీలో ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇచ్చి, ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 4.10 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. ఉచితంగా ఇవ్వాల్సిన అవకాశాలకు డబ్బులు వసూలు చేయడమే కాకుండా, టామ్‌కామ్ పేరుతో కాకుండా 'ఫెయిర్ స్ట్రీట్' అనే ప్రైవేట్ సంస్థ పేరుతో ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. 200 మంది నుంచి డబ్బులు వసూలు చేసి, 10 మందిని కూడా జర్మనీకి పంపలేదని అన్నారు. మెకాట్రానిక్స్ ఉద్యోగం అని చెప్పి పంపిన ఓ యువకుడికి అక్కడ కత్తి ఇచ్చి బీఫ్, మటన్ కోయమన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ తన కుమారుడు గడ్డం వంశీకృష్ణను ఇలాగే పంపిస్తారా? అని ప్రశ్నించారు.

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..
వెనక్కి తగ్గేది లేదన్న ఖర్గే

ఢిల్లీ: ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేసే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే తమ పోరాట లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓట్ల చోరీ, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై కూడా ఖర్గే విమర్శలు చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, ఈ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు తమకు మద్దతుగా ఉన్నాయని వెల్లడించారు.

వాయిదా వేయాలని వ్యాపార సంఘాల విజ్ఞప్తి

పండుగల సీజన్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తే ఢిల్లీలో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటాయని పలు వ్యాపార సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ర్యాలీని మరో తేదీకి మార్చాలని రాహుల్ గాంధీని కోరాయి. పెద్ద ఎత్తున జనసమీకరణ వల్ల వ్యాపార వాతావరణం దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. అయితే ఈ విజ్ఞప్తుల నేపథ్యంలోనూ నవంబర్ 1న నిరసన కొనసాగుతుందని ఖర్గే స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే: రాహుల్ గాంధీ

మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా నిరసనలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మార్చ్ ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఓట్ల చోరీని అడ్డుకోవడం, రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసమని అన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా విద్యార్థి సంఘాలు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛలు, వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కులు ముప్పును ఎదుర్కొంటున్నాయని ఆయన ఆరోపించారు. నవంబర్ 1న దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఢిల్లీకి తరలివచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అంతకుముందు రోజు, అంటే అక్టోబర్ 30న, 'మాక్ పార్లమెంట్' నిర్వహించనున్నట్లు ఖర్గే వెల్లడించారు.

నవంబర్ 2న హైదరాబాద్‌లో
బీజేపీ మహా పాదయాత్ర

హైదరాబాద్: హైదరాబాద్‌లో నవంబర్ 2న నిర్వహించనున్న బీజేపీ మహా పాదయాత్రకు సంబంధించి పార్టీ కీలక మార్పుల దిశగా ఆలోచిస్తోంది. తొలుత ట్యాంక్‌బండ్ నుంచి పాదయాత్ర చేపట్టాలని భావించినప్పటికీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతుండటంతో రూట్‌ను మార్చే యోచనలో ఉన్నట్లు సమాచారం. భద్రతా ఏర్పాట్లు, పరిపాలనాపరమైన అంశాలతో పాటు భారీగా కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అమిత్ షా పాల్గొనే ఈ కార్యక్రమానికి భారీగా జనసమీకరణ చేయాలని బీజేపీ భావిస్తోంది. పాదయాత్రతో పాటు చివర్లో భారీ బహిరంగ సభ నిర్వహించే ఆలోచనలోనూ ఉంది. ఈ నేపథ్యంలో సభకు అనువైన ప్రాంతంగా నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను పార్టీ ముఖ్య నేతలు పరిశీలించినట్లు సమాచారం. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలను తిప్పికొట్టడమే లక్ష్యంగా బీజేపీ ఈ మహా పాదయాత్రను నిర్వహించనుంది. ఓటర్ల జాబితాల సవరణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, విపక్షాల ఆరోపణలకు సమాధానం చెప్పాలని పార్టీ భావిస్తోంది. నవంబర్ 2న జరగనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వం వహించనున్నారు. అమిత్ షా రాకతో కార్యక్రమాన్ని మరింత భారీ స్థాయిలో నిర్వహించేందుకు పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే పాదయాత్ర ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది? ఏ మార్గంలో సాగుతుంది? బహిరంగ సభ ఎక్కడ జరుగుతుంది? అనే అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

అర్నబ్ తుపాను అనంతర చర్యలు..
రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!

అమరావతి: అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని, ప్రజారోగ్యం విషయంలో ఎలాంటి ఆపద తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు త్వరగా నెలకొనేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలను వేగంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 9 జిల్లాల నుంచి మొత్తం 475 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పర్యావరణ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటాయి. అదేవిధంగా, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక వాటర్ టెస్టింగ్ బృందాలను కూడా రంగంలోకి దించారు. నీటి ద్వారా వ్యాధులు ప్రబలకుండా నివారించడం, పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంపై ఈ బృందాలు దృష్టి సారిస్తాయి.

ఏపీలో స్థానిక ఎన్నికలు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఈరోజు ప్రారంభమైంది. ఈ ఓటింగ్ రెండు రోజుల పాటు కొనసాగనుంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, దూర ప్రాంతాల్లో నివసించే అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధికారులు ఈ ఏర్పాటు చేశారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా జరిపేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి వార్డుకు ఒక రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ), ఇద్దరు సహాయకులను నియమించారు. నిబంధనల ప్రకారం ఓటింగ్ నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోస్టల్ ఓటింగ్ పూర్తయిన వెంటనే, బ్యాలెట్ బాక్సులను పటిష్ఠ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తారు. ఈ మొత్తం ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు ఎన్నికల అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

రామ్‌లీలా మైదానానికి తరలిరండి..
విద్యార్థులకు రాహుల్ గాంధీ విజ్ఞప్తి

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ దేశ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. నవంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ రామ్‌లీలా మార్చ్'కు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. దేశ ఆత్మను, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఈ ఉద్యమమని, ఓట్ల దొంగతనాన్ని అడ్డుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఏ ఒక్క రాజకీయ పార్టీకి మాత్రమే పరిమితం కాదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల కమిషన్ వైఖరితో విభేదించే ప్రతి ఒక్కరూ, ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే పౌరులందరూ ఈ మార్చ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. "మీ భావ ప్రకటనా స్వేచ్ఛ, ఆలోచనలు, జీవన విధానంపై దాడి జరుగుతోందని మీరు భావిస్తే, ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా ఈ మార్చ్‌కు తరలిరండి. పోలీసులకు, లాఠీలకు భయపడవద్దు. బీజేపీ ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడే సాహసం చేయదు" అని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. దేశవ్యాప్తంగా వేలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొని, దీనిని విజయవంతం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కొందరు తుపాను హెచ్చరికలను ఎగతాళి చేశారు..
తర్వాత వాస్తవం తెలుసుకున్నారు: సీఎం చంద్రబాబు

అమరావతి: "తుపానును మనం పూర్తిగా నివారించలేం. కానీ, మనకు ఉండే ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాలి. అర్నబ్ తుపానును సమర్థవంతంగా ఎదుర్కొని ఎవరికీ ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత తీసుకుంటాను" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'అర్నబ్' తుపాను సృష్టించిన బీభత్సం నేపథ్యంలో గురువారం ఆయన కృష్ణా, పశ్చిమ గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ చర్యలను, భవిష్యత్ ప్రణాళికలను సుదీర్ఘంగా వివరించారు. గతంలో 1977 దివిసీమ తుపాను, 1996 కోనసీమ తుపాను సృష్టించిన విధ్వంసాలను గుర్తుచేసుకున్న చంద్రబాబు, ఆ అనుభవాలతో ఈసారి పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. "ఈసారి ఒకే ఒక్క టార్గెట్ పెట్టుకున్నాను, ప్రాణనష్టం సున్నాగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నా. దురదృష్టవశాత్తు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. టెక్నాలజీని ఉపయోగించి తుఫాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేశాం. రాత్రంతా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ విభాగాలను మోహరించాం. ఏ ప్రాంతంలో ఎంత తీవ్రత ఉంటుందో నిమిష నిమిషానికి సమాచారం అందించాం. దీనివల్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం" అని ఆయన వివరించారు. కొంతమంది తుపాను హెచ్చరికలను ఎగతాళి చేశారని, కానీ తీవ్రత పెరిగాక వాస్తవం గ్రహించారని అన్నారు. ఈ సందర్భంగా 30 ఏళ్ల క్రితం 1996లో వచ్చిన తుఫాను నాటి భయానక పరిస్థితులను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు నా కళ్ల ముందు ఆ దృశ్యాలు ఇంకా కదలాడుతున్నాయి. అప్పుడు ప్రైవేట్ ఫ్లైట్స్ లేవు, డిఫెన్స్ విమానంలో వచ్చాను. ఆర్మీ హెలికాప్టర్ సిబ్బంది ప్రాణాపాయం ఉంటుందని నన్ను తీసుకెళ్లలేమని చెప్పినా, నేను బలవంతం చేసి వెళ్లాను. రోడ్డు మీద దిగి మత్స్యకార గ్రామాలను చూస్తే భయంకరమైన దృశ్యాలు కనిపించాయి. ముమ్మిడివరం, అమలాపురంలో దిగి ప్రజలకు ధైర్యం చెప్పి, రాజమండ్రి ఆర్డీవో ఆఫీసునే సెక్రటేరియట్‌గా మార్చి, ప్రతి మండలానికి ఒక సెక్రటరీని నియమించి వారం రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చాం. ఆనాటి పరిస్థితులతో పోలిస్తే, ఈరోజు టెక్నాలజీ సాయంతో వేగంగా స్పందించగలుగుతున్నాం" అని ఆయన తెలిపారు. తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15,000 విద్యుత్ స్తంభాలు దెబ్బతింటాయని అంచనా వేయగా, ఒక్క కోనసీమలోనే 8,000 స్తంభాలు నేలకూలాయని చంద్రబాబు తెలిపారు. "తుపాను తీరం దాటిన వెంటనే చెట్లను తొలగించే పనులు ప్రారంభించాం. ఈరోజు మారుమూల గ్రామాలకు కూడా రోడ్లు క్లియర్ చేశాం. విద్యుత్ పునరుద్ధరణే ఇప్పుడు మా ముందున్న ప్రధాన సవాలు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి 1000 మంది సిబ్బందిని పంపమని కోరాను. అవసరమైతే తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా అదనపు సిబ్బందిని తెప్పిస్తాం. ఎల్లుండిలోగా ప్రతి ఇంటికి 100% విద్యుత్ ఇచ్చే బాధ్యత తీసుకుంటాం" అని ఆయన హామీ ఇచ్చారు. టెలికమ్యూనికేషన్ సిగ్నల్స్‌కు అంతరాయం కలగకుండా జనరేటర్లు, డీజిల్ సిద్ధం చేసుకోవాలని ఆపరేటర్లకు సూచించినా, కొందరు నిర్లక్ష్యం చేశారని, వారికి అవసరమైతే ప్రభుత్వమే డీజిల్ ఖర్చులు భరిస్తుందని చెప్పామని అన్నారు. తుపాను వల్ల ప్రాథమికంగా రూ. 4,600 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. "కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడాను. ఆయన స్వయంగా ఫోన్ చేసి శుక్రవారం కేంద్ర బృందాన్ని పంపిస్తానని చెప్పారు. ప్రాథమిక నష్టాల నివేదికను కేంద్రానికి పంపాం. కేంద్ర బృందం పర్యటన తర్వాత పూర్తిస్థాయి నివేదిక అందించి సహాయం కోరతాం" అని తెలిపారు. బాధితులకు అందించే పరిహారంపై స్పష్టత ఇస్తూ, "కొబ్బరి, ఆయిల్ పామ్ చెట్టుకు రూ. 1,500 చొప్పున పరిహారం అందిస్తాం. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఇతర నిత్యావసరాలతో కూడిన ప్యాకేజీతో పాటు కొంత నగదు కూడా అందిస్తాం. వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టం జరగకుండా ఆదుకుంటాం.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

రూ. 20 లక్షలతో వీవో భవనాల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 29 : ఇచ్చోడ మండలంలోని సాత్ నంబర్, ఇస్లాంనగర్ గ్రామాల్లో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న వీవో భవనాల నిర్మాణ పనులకు గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ప్రాధాన్యతనిచ్చిందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీవో భవనాల నిర్మాణం పూర్తయితే గ్రామాల్లోని మహిళా సంఘాలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి, వారి కార్యకలాపాలను సమర్థవంతంగా కొనసాగించడానికి సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, సర్పంచ్ రాథోడ్ రమేష్, ఉప సర్పంచ్ షబ్బీర్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గాడ్గే సుభాష్, మనోహర్, రోహిదాస్, న్యాజ్, విక్రమ్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్లారం గ్రామంలో వార్డు సభ్యులు దాసరి లింగయ్య , దాసరి కలమ్మ ల ఆధ్వర్యంలో 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక.

పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : కట్టంగూర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు దాసరి లింగయ్య , దాసరి కళమ్మ గారితో పాటు మొత్తం 80 మంది ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు గామా ఫౌండేషన్ కృషి హర్షనీయం

-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి

లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : గామా ఫౌండేషన్ వికారాబాద్ జిల్లాలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తుందని గ్రామ ఫౌండేషన్ సేవలు హర్షినీయమని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశపులులో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ దుర్గాప్రసాద్ తొమ్మిది అంశాలపై సమాజంలో పనిచేసేందుకు నిర్ణయించారని అందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి సామాజిక చైతన్య కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ విద్యాభద్రత, ఆరోగ్య భద్రత, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆర్థిక భద్రత, మైక్రో రుణాలు తదితర అంశాలపై కృషి చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సీఈవో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కార్యాలయం ఏర్పాటు చేసి మా సిబ్బంది ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మా వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు గ్రామ ఫౌండేషన్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో ప్రాజెక్టు అధికారిగా బోయాజును నియామించినట్లుగా తెలిపారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శిగా వెంకటేష్ ఉపాధ్యక్షులుగా వెంకటయ్యను నియమించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులకు 1000 రూపాయల చొప్పున స్కాలర్షిప్ల అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి చేతుల మీదుగా 30 మందికి ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సర్కిల్ సాంస్కృతిక పోటీల్లో ఖమ్మం సర్కిల్‌కు బహుమతులు

ఖమ్మ: లోకల్ గైడ్: తెలంగాణ విద్యుత్ సంస్థల ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరానికి సంబంధించి ఈ నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు యాదగిరిగుట్టలో నిర్వహించిన ఇంటర్ సర్కిల్ సాంస్కృతిక పోటీల్లో ఖమ్మం సర్కిల్ ఉద్యోగులు విశేష ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. ఈ పోటీల్లో పురుషుల జానపద గీతాల విభాగంలో ఖమ్మం సర్కిల్‌కు చెందిన శ్రీ ఎ. శేఖర్ బాబు ప్రథమ బహుమతి సాధించగా, వాయిద్య సంగీత విభాగంలో శ్రీ వి. ఫణికుమార్ రన్నరప్ బహుమతిని కైవసం చేసుకున్నారు. తమ కళా నైపుణ్యంతో పోటీల్లో ప్రతిభ చాటిన వీరు ఖమ్మం సర్కిల్‌కు గుర్తింపు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) శ్రీ ఎ. సురేందర్ గారు, ఖమ్మం ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు విజేతలను అభినందించారు. ఉద్యోగుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి సాంస్కృతిక పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఖమ్మం సర్కిల్ ఉద్యోగులు సాంస్కృతిక రంగంలో సాధించిన ఈ విజయాల పట్ల సర్కిల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

నగర పారిశుద్ధ్యానికి శ్రమించే కార్మికుల ఆరోగ్యమే ముఖ్యం.

కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : నగర పారిశుద్ధ్య నిర్వహణలో నిరంతరం శ్రమించే కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం నల్గొండ నగరపాలక సంస్థ కార్యాలయంలో శ్రీ సత్య డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల కోసం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, కమిషనర్ బి. వంశీకృష్ణతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్మికులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దంత సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్మికుల సంక్షేమానికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ అరవింద్ రెడ్డి, డాక్టర్ జిశాంక్, డాక్టర్ నందిని, ఎం.డి. నజీర్ ఖాన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, కమిషనర్ బి. వంశీకృష్ణ, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరవు సాయంపైనే కర్షకుల ఆశలు

ఉమ్మడి జిల్లాలో 45 మండలాలు కరవు ప్రాంతాలుగా గుర్తింపు
తీవ్ర ప్రభావిత మండలాలుగా 11 ఖరారు
తాగునీటి ఎద్దడి, ఇన్పుట్ సబ్సిడీ, రుణాల పునర్ వ్యవస్థీకరణపై స్పెషల్ ఫోకస్
సహాయకచర్యలకు అధికార యంత్రాంగం కసరత్తు

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 29 : ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, తగ్గిన పంటల దిగుబడి, రైతులను సంక్షోభంలో నెట్టేసింది. సాధారణ వర్షపాతానికంటే ఈసారి తక్కువ వర్షాలు కురియడంతో జలాశయాల్లో నీరు చేరక పంటల సాగు ఉమ్మడి జిల్లాలో చతికిల పడింది. వర్షాధారంపైనే ఆశలు పెట్టుకుని 80 శాతం పంటలు సాగు చేసిన రైతులకు పంట పెట్టుబడి ఖర్చులు కూడ అందే పరిస్థితి లేక కరవు దుర్భిక్షం వెంటాడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాల వారీగా పంటల సాగు విస్తీర్ణం, తగ్గిన దిగుబడులు, జలాశయాల్లో అడుగంటిన నీటి నిలువలు, భూగర్భ జలాల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 365 మండలాలను కరవు ప్రాంతాలుగా గుర్తించగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో 45 మండలాలను కరవు ప్రాంతాలుగా ఖరారు చేసింది. వీటిలో 11 మండలాల్లో అత్యంత లోటు వర్షపాతం నమోదుకావడంతో తీవ్ర ప్రభావిత మండలాలుగా గుర్తించి యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టనుంది. ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరి స్థితులు, తగ్గిన పంటల దిగుబడి రైతు లను సంక్షోభంలో నెట్టేసింది. సాధారణ వర్షాపాతానికంటే ఈసారి తక్కువ వర్షా లు కురియడంతో జలాశయాల్లో నీరు చేరక పంటలసాగు ఉమ్మడిజిల్లాలో చ తికిల పడింది. వర్షాధారంపైనే ఆశలు పెట్టుకుని 80 శాతం పంటలు సాగుచేసిన రైతులకు పంట పెట్టుబడి ఖర్చులుకూడ అందే పరిస్థితి లేక కరవు దుర్భిక్షం వెం టాడుతుంది. ఈనేపథ్యంలో ప్రభుత్వం జిల్లాలవారిగా పంటల సాగువిస్తీర్ణం తగ్గిన దిగుబడులు, జలాశయాల్లో అ డుగంటిన నీటి నిలువలు, భూగర్భజలా ల నివేదిక ఆధారంగా రాష్ట్రప్రభుత్వం 365 మండలాలను కరవు ప్రాంతాలు గా గుర్తించగా ఆదిలాబాద్ ఉమ్మడిజిల్లా లో 45 మండలాలను కరవు ప్రాంతాలు గా ఖరారు చేసింది. వీటిలో 11 మండ లాల్లో అత్యంత లోటు వర్షాపాతం నమో దుకావడంతో తీవ్ర ప్రభావిత మండలా లుగా గుర్తించి యుద్ధ ప్రాతిపదికన సహా య చర్యలు చేపట్టనుంది. జిల్లాల వారిగా కరువు మండలాలు ఇవే ఆదిలాబాద్ జిల్లాలో 20 మండలాలు కరువు ప్రాంతాలుగా గుర్తించగా తల మడుగుమినహా భీంపూర్, ఇంద్రవెల్లి, ఆదిలాబాద్ అర్బన్, సిరికొండ, గాదిగూ డ, గుడిహత్నూర్, నార్నూర్ ఆదిలాబాద్ రూరల్, మావల, తాంసి, బజార్ త్నూర్ బోథ్, నేరడిగొండ, ఇచ్చోడ ఉ ట్నూర్ , సొనాల జైనథ్, బేల సాత్నాల, బోరజ్ మండలాలనుకరువు మండలా లుగా ప్రభుత్వం ఖరారుచేసింది. ఇక కొ మరంభీం జిల్లాలోని ఐదు మండలాలు అయిన జైనూర్, సిర్పూరు, చింతల మానెపల్లి, బెజ్జూర్, కౌటాల మండలాలు కరవు ప్రాంతాలుగా గుర్తించారు. మం చిర్యాల జిల్లాలోని 11 కరువు మండలా లుగా ఖరారు కాగా వీటిలో జన్నారం,వే మనపల్లి, కాజీపూర్, నెన్నెల, మంద మర్రి, మంచిర్యాల, నస్పూర్, భీమారం చెన్నూర్ కోట పల్లి మండలాలను ప్రభుత్వం గుర్తించింది. ఇక నిర్మల్ ల్లాలో 9 మండలాలు కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించారు. ఖానాపూర్, కుభీర్, భైంసా, కుంటాల, నిర్మల్, సోన్, లక్ష్మణ??చందా, కడెం, దస్తురాబాద్ మం డలాలు కరువు ప్రభావిత ప్రాంతాల్లోచేర్చారు.

తక్షణ సహాయ చర్యలకు సర్కారు కసరత్తు

కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహా యచర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధి కార యంత్రాంగాన్ని ఆదేశించింది. ఈ మేరకు ఆదిలాబాద్, నిర్మల్, మంచి ర్యాల ఆసిఫాబాద్ జిల్లాల్లో కలెక్టర్లు కార్యాచరణ రూపొందించి ప్రభుత్వం నిర్దేశించిన సహాయ చర్యలపై దృష్టిసా రించారు. వ్యవసాయరుణాల పునర్ వ్యవస్థీకరణబలవంతపు రుణవసూళ్లు నిలిపివేయడం, ఇన్పుట్ సబ్సిడి పెంచ డం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించడం, పశుగ్రాసం అందు బాటులోఉంచడం లాంటికీలక బాధ్యత లపై ప్రభుత్వం దృష్టిసారించనుం ది. శాస్త్రీయ నివేదికల ఆధారంగా ఉమ్మడి జిల్లాలో 45 మండలాల్లో కరువుప్రాంతాలను ప్రభుత్వం గుర్తించడంతో రైతుల్లో ఊరట కలిగిస్తుంది. ముఖ్యంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో రాబోయే ఆరు నెలల పాటు కరువు జాబితా ఆధారంగా స హాయ కార్యక్రమాలుకొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. సహాయ చర్యలపై కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి.

పొంగులేటి శ్రీనన్నపై ప్రేమకు మాదారం వేదిక..

అభిమానానికి వర్షం అడ్డుకాదు!

సర్పంచ్ ఉమా నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు..
భారీ వర్షంలోనూ తరలివచ్చిన 300 మంది అభిమానులు

కారేపల్లి, అక్టోబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు కారేపల్లి మండలం మాదారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శ్రీనన్నపై ఉన్న అపారమైన అభిమానం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అభిమానులను వేడుకలకు తరలివచ్చేలా చేసింది. సర్పంచ్ ఉమా నరేష్ ఆధ్వర్యంలో అభిమానులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, కాంగ్రెస్ నేత నరేష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మాదారం రామాలయం ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన ఈ వేడుకల్లో సుమారు 300 మంది యువకులు, పీఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ వెనకడుగు వేయకుండా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అభిమానులు తరలిరావడం శ్రీనన్నపై వారికున్న ప్రేమాభిమానాలకు నిదర్శనంగా నిలిచింది.

అభిమానులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన సర్పంచ్ ఉమా నరేష్

జన్మదిన వేడుకలకు హాజరైన అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ ఉమా నరేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అభిమానుల కోసం అల్పాహారం, స్వీట్లు, కేక్, పులిహోర తదితర ఏర్పాట్లు చేసి ఆతిథ్యం అందించారు. భారీ వర్షంలోనూ వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు

అవసరమైన ఏర్పాట్లు చేయడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడంలో సర్పంచ్ ఉమా నరేష్ కీలక పాత్ర పోషించారు.

20 కిలోల భారీ కేక్‌తో ప్రత్యేక ఆకర్షణ

వేడుకల్లో 20 కిలోల భారీ కేక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ నేత నరేష్ కుమార్ విజ్ఞప్తి మేరకు మాజీ ఎంపీటీసీ బాగా రూపా దంపతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన కానుకగా ఈ భారీ కేక్‌ను అందించారు. కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు శ్రీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అన్ని పార్టీల నాయకుల హాజరు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమా నరేష్, ఉపసర్పంచ్ లాలూమంగ, వార్డు సభ్యులు అజ్మీర శారద, అజ్మీర బానోత్ సౌందర్య, నాగేష్, అజ్మీర బాలాజీ, పాయం మునిందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కిలారి అప్పారావు, లక్ష్మీనారాయణ, గుర్రం నరసయ్య, ఎస్‌కే బందేలి, గుర్రం కిట్టు, భాగం చింటూ, బట్టు నరసయ్య, బానోత్ కోటేశ్వరరావు, సీపీఐ నాయకుడు బట్టు సంఘయ్య, సీపీఎం నాయకులు తుమ్మోజు రామూర్తి, పొట్లకాయల రమేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి, న్యూ డెమోక్రసీ నాయకుడు రావుల నాగయ్య, గ్రామ పెద్దలు కుర్ర శ్రీనివాసరావు, తన్నీరు కోటయ్య, చాగంటి నాగేశ్వరరావు, చిలుకూరి వెంకన్న, అజ్మీర మూతిలాల్, భూతం రామచందర్, బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలకు పీఎస్ఆర్ యువత కృషి

రాబోయే రోజుల్లోనూ పీఎస్ఆర్ యువత ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజాసేవలో ముందుండి శ్రీనన్నకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. భారీ వర్షంలోనూ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మాదారంలో జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా ముగిశాయి.

జైడెక్స్ నుంచి కొత్త మినరల్ పెయింట్ల శ్రేణి విడుదల

'నివో', 'డ్రియో', 'డ్రియో మ్యాక్స్' ఉత్పత్తులు అందుబాటులోకి..
మూడేళ్లలో 1 శాతం మార్కెట్ వాటా లక్ష్యం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి) : పెయింట్ల రంగంలో సరికొత్త సాంకేతికతతోవినియోగదారులకు మెరుగైన ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా జైడెక్స్ పెయింట్స్ సంస్థ 'నివో', 'డ్రియో', 'డ్రియో మ్యాక్స్' పేర్లతో కొత్త మినరల్ పెయింట్ల శ్రేణిని విడుదల చేసింది. గృహాల లోపలి గోడల కోసం 'నివో', బయటి గోడల కోసం 'డ్రియో', 'డ్రియో మ్యాక్స్' ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చింది. అధునాతన సిలికేట్ మినరల్ సాంకేతికతతో రూపొందించిన ఈ పెయింట్లను అందుబాటు ధరల్లో వినియోగదారులకు అందించనున్నట్లు సంస్థ వెల్లడించింది. రాబోయే మూడేళ్లలో ఎకానమీ నుంచి మధ్యస్థాయి పెయింట్ల విభాగంలో 1 శాతం మార్కెట్ వాటాను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. తొలి దశలో ప్రధాన నగరాలు, ద్వితీయ శ్రేణి పట్టణాలు, ఎంపిక చేసిన గ్రామీణ ప్రాంతాల్లోని 60 మార్కెట్లపై దృష్టి సారించనున్నట్లు పేర్కొంది. ఈ సందర్భంగా జైడెక్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మౌలిక్ రాంకా మాట్లాడుతూ, రాబోయే ఐదు నుంచి పదేళ్లలో పెయింట్లు, ఉపరితల పరిష్కారాల రంగంలో సాంకేతిక

నాయకత్వాన్ని సాధించడమే తమ దీర్ఘకాలిక లక్ష్యమని తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నూతన సాంకేతికతతో కూడిన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అమరేంద్ర మిశ్రా మాట్లాడుతూ, పెయింట్ల ఎంపికలో ధరలు, రంగులతో పాటు వాటి పనితీరు, దీర్ఘకాలిక మన్నికకు వినియోగదారులు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. అధునాతన సిలికేట్ మినరల్ సాంకేతికతను సామాన్య వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడమే కొత్త ఉత్పత్తుల ప్రధాన ఉద్దేశమని వివరించారు. సాంప్రదాయ యాక్రిలిక్ పెయింట్లతో పోలిస్తే కొత్త మినరల్ పెయింట్లు గోడల్లోని తేమ బయటకు వెళ్లేందుకు సహకరించడంతో పాటు, బయటి నుంచి నీరు చొరబడకుండా నిరోధించడంలో తోడ్పడతాయని సంస్థ తెలిపింది. వీటికి అగ్ని నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయని వెల్లడించింది. కేరళలోని కఠిన వాతావరణ పరిస్థితుల్లో ఈ ఉత్పత్తులను పరీక్షించినట్లు పేర్కొంది. గోడలకు ఆకర్షణీయమైన రూపాన్ని అందించడంతో పాటు, వాటికి దీర్ఘకాలిక రక్షణ కల్పించేలా ఈ కొత్త పెయింట్ల శ్రేణిని రూపొందించినట్లు జైడెక్స్ పెయింట్స్ సంస్థ వివరించింది. అధునాతన సాంకేతికతను అందుబాటు ధరల్లో అందించడం ద్వారా పెయింట్ల మార్కెట్లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

సీఎం మాటకూ విలువివ్వరా

-- రేవంత్ రెడ్డి హెచ్చరించినా మారని అధికారుల తీరు !
అయితే, సీఎం ఆదేశాలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయా?
కింది స్థాయి అధికారులకు సీఎం మాటంటే గౌరవం లేదా ? అనే ప్రశ్నలు ఇప్పుడు వికారాబాద్ జిల్లా కేంద్రంలో వెలిగిన పగటి వీధి దీపాలను చూస్తుంటే ఉత్పన్నమవుతున్నాయి .
సీఎం ఆదేశాలకు బగ్గుమంటున్న నిర్లక్ష్యం

వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్ జిల్లా బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ పొదుపు పాటించాలని, ముఖ్యంగా మున్సిపాలిటీలు, పంచాయతీల్లో పగటిపూట స్ట్రీట్ లైట్లు వెలగకుండా కచ్చితమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కానీ, సొంత జిల్లా అయిన వికారాబాద్‌లోనే సీఎం మాటలకు బుట్టదాఖలు చేస్తూ, పట్టపగలు భాస్కరుడు వెలుగుతున్న వేళ కూడా వీధి దీపాలు ధగధగా వికారాబాద్ రైల్వే గేట్ దగ్గర వెలుగుతున్నాయి. ముఖ్యమంత్రి చెప్పిన మాటలను క్షేత్రస్థాయి అధికారులు ఎంత తేలికగా తీసుకుంటున్నారో ఈ సంఘటన స్పష్టం చేస్తోంది. బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వల్లే అధికారులకు, సిబ్బందికి భయం లేకుండా పోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతుల ఆక్రందన -- పగలు లైట్లు,

రాత్రి చీకట్లు ఒకవైపు రైతులు సాగునీటి కోసం, పంటలను కాపాడుకోవడం కోసం విద్యుత్ దొరకక అల్లాడిపోతున్నారు. వికారాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో లో-వోల్టేజ్ సమస్యలు, అసాధారణ విద్యుత్ కోతల వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించింది. పగటిపూట కరెంట్ రాక రాత్రివేళల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి పొలాల బావుల వద్దకు రైతులు వెళ్లాల్సి వస్తోంది. రైతులు కరెంట్ లేక తిప్పలు పడుతుంటే... పట్టణంలో మాత్రం సూర్యుడికి పోటీగా కరెంట్ లైట్లు వెలిగించి విద్యుత్‌ను నీళ్లలా వృధా చేయడం ఏ రకమైన పాలన అని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. ప్రజాధనం వృధాకు బాధ్యులెవరు? వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పగటిపూట అనవసరంగా వెలిగే ప్రతి లైటు వల్ల విద్యుత్ బిల్లుల భారం పడుతుంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల వృధా అయ్యే ఈ బిల్లులను ప్రజలు కట్టే పన్నుల డబ్బుల నుంచే చెల్లిస్తారు. సీఎం హెచ్చరించిన తర్వాత కూడా ఇలాంటి అలసత్వం ప్రదర్శించడం అంటే ప్రజల సొమ్మును బూడిదలో పోయడమే. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (ఆటోమేటిక్ స్విచ్‌లు/టైమర్లు) అందుబాటులో ఉన్నా, వాటిని సరిగ్గా నిర్వహించకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. తక్షణమే చర్యలు అవసరం ఈ వ్యవహారంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది: బాధ్యులపై వేటు: సీఎం హెచ్చరికలను బేఖాతరు చేస్తూ నిర్లక్ష్యం వహించిన పగటిపూట లైట్లు వెలుగుతున్న ప్రాంతాలను గుర్తించి విద్యుత్ నిలిపివేలని ప్రజలు కోరుతున్నారు. రైతులకు ప్రాధాన్యం ఆదా చేసిన విద్యుత్‌ను సరైన సమయానికి రైతులకు సరఫరా చేసి వ్యవసాయాన్ని నిలబెట్టాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఇచ్చిన ఆదేశాలకే దిక్కులేకుండా పోతే ఇక సామాన్య ప్రజల సమస్యలను కింది స్థాయి అధికారులు ఏమాత్రం పట్టించుకుంటారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడి, పగటిపూట వెలుగుతున్న వీధి దీపాలను ఆర్పేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ వృధాకు బాధ్యులైన వారిపై సీఎం అన్నట్లుగానే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

పారిశుద్ధ్య నిర్వహణలో డిజిటల్ విప్లవం..
ఎఫ్ఆర్ఎస్, క్యూఆర్ కోడ్‌తో పటిష్ట పర్యవేక్షణ!

కార్మికుల హాజరు నుంచి వాహనాల పనితీరు వరకు సాంకేతిక నిఘా

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నారాయణ పేట అక్టోబర్ 29: రైతులు పండించిన వరి పంటను ప్రభుత్వం ఏర్పా టు చేసినంటువంటి వరి కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని జిల్లా డీ ఆర్ డీఎ పిడి వెంకట్రాము లు అన్నారు, గురువారం మాగనూరు మండలం లోని నేరడ్ గం గ్రామం లో రైతు వేదిక భవనంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న వరి కొనుగోలు కేంద్రాని పిడి వెంకట్రాములు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సర్పంచ్ వెంకటమ్మ లు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రైతులు పండించిన పంట పొలాల దగ్గర ధాన్యం తీసుకపోయేటట్టు చెయ్యాలని పిడి ని కోరారు, ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, నాయకులు మల్లేష్, నాగప్ప, కుర్వ ఆనంద్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ భీమేష్, వార్డ్ మెంబెర్ లు అశోక్, వెంకటేష్, నర్సింహా, మహిళా సమాఖ్య ఏ పి ఎం జీవ రత్నం, గంగాధర్, కుర్మయ్య, మహిళా సంఘము సభ్యులు పాల్గొన్నారు,

ప్రతి పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య

నారాయణపేట అక్టోబర్ 29: ప్రతి పాఠభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య సూచించారు. గురువారంమక్తల్ భారతీ య జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మున్సి పాలిటీ పరిధిలోని 1,2,12 వ వార్డుల లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమో దు కార్యక్రమాన్ని నిర్వ హించారూ. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర నాయ కులు బి కొండయ్య పాల్గొని నవంబరు 1,2023 లోపు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వము గత బిఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని,జాబ్ క్యాలెండర్ వేస్తామని మోసం చేయడం జరిగిందన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీ య జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి పట్టభ ద్రులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు,జిల్లా నాయ కులు కర్ని స్వామి, దేవరిం టి నరసింహారెడ్డి, కల్లూరి నాగప్ప అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సుకన్య శేఖర్, కౌన్సిలర్లు నర సింహా, టప్ప కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్, టప్ప అశోక్, శివరాములు,విద్య సాగర్, డిష్ వెంకటేష్,రఘువీర్, జీవన్ కుమార్, బ్యాటరీ రాజు,జావిద్ ,రాకేష్, హను మంతు,ఆంజనేయులు,రవికుమార్, రాజు,కథలప్ప, తాయప్ప, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ జిల్లాస్థాయి క్రీడల్లో కున్సీ పాఠశాల విద్యార్థుల అద్భుత విజయాలు

కబడ్డీ, ఖో-ఖోలో జిల్లా ప్రథమ స్థానం. రాష్ట్రస్థాయికి విద్యార్థుల ఎంపిక

నారాయణపేట అక్టోబర్ 29: నారాయణపేట జిల్లా లో అక్టోబర్ 27, 28 తేదీలలో నిర్వహించిన పీఎం శ్రీ జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పీఎం శ్రీ జెడ్పీ హెచ్ఎస్ కున్సీ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి విజ యకేతనం ఎగురవేశారు.

బాలుర కబడ్డీలో జిల్లా ప్రథమ స్థానం

బాలుర కబడ్డీ విభాగంలో కున్సీ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఆటతీరుతో జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించారు. ఈ విజయం తో రఘు, తరుణ్, తిరుమ లేష్‌తో పాటు మరో విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

బాలికల ఖో-ఖోలో జిల్లా ప్రథమ స్థానం

బాలికల ఖో-ఖో విభాగం లోనూ మన విద్యార్థినులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకు న్నారు. జట్టుగా సమన్వ యం, పట్టుదల, క్రీడాస్ఫూర్తి తో విజయాన్ని సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.

బాలికల కబడ్డీలో రాష్ట్రస్థాయికి ఎంపిక

బాలికల కబడ్డీ విభాగంలో శ్రావణి తన ప్రతిభను చాటుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం.విద్యార్థుల ప్రతిభ ను వెలికితీసి, వారిని ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు సౌమ్య కృషిని ప్రత్యేకంగా అభినం దించారు.ఈ విజయాల పట్ల పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు బి. సంతోషి , ఉపాధ్యాయ బృందం నరేందర్, ఉష, ఖాసీం అలీ, సౌమ్య, నర్సింలు, సత్యనారాయణ రెడ్డి, గీత, స్వాతి, ఆరిఫ్, నాగేష్, రాధిక,కృష్ణ వేణి,స్మిత విద్యార్థులను అభినందించారు.క్రీడల్లో కున్సీ పాఠశాల సాధించిన ఈ విజయాలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింప డమే కాకుండా పాఠశాల కీర్తిని జిల్లాస్థాయిలో చాటి చెప్పారని అన్నారు.

కర్ణాటక ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం

బీజేపీ రాష్ట్ర నాయకు లుబంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

నారాయణపేట అక్టోబర్ 29: కర్ణాటకలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠమని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై వ్యక్తిగత విమర్శలు చేయ డం మానుకొని, ప్రజా సమ స్యల పరిష్కారంపై కాంగ్రెస్ నాయకత్వం దృష్టి సారిం చాలని హితవు పలికారు.కర్ణాటకలో జరిగిన నాలుగు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో బీజేపీ మూడు స్థానాలు, ఎన్డీఏ మిత్రపక్షమైన జేడీ ఎస్ ఒక స్థానంలో విజయం సాధించాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని చాటి చెప్తున్నాయని వ్యాఖ్యానించారు.ఉపాధ్యాయులు, పట్టభద్రుల వంటి విద్యావంతుల వర్గాలు తమ తీర్పు ద్వారా కాంగ్రెస్ కు గట్టి గుణపాఠం చెప్పార ని అన్నారు. ప్రధాని మోదీ పై విమర్శలు చేయడం కంటే ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృ ద్ధి, ప్రజా సంక్షేమంపై కాంగ్రె స్ పార్టీ దృష్టి పెట్టాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఫలితా లు ప్రజల అభిప్రాయానికి ప్రతిబింబమని, ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు రాజకీయ పార్టీలు బాధ్యతా యుతంగా వ్యవహరించా లనిఅన్నారు.తెలంగాణలోనూ అదే సీన్ రిపీట్ అవు తుందనీ ధీమా వ్యక్తం చేశారు

బాలల రక్షణపై మాట్లాడు, చెప్పు, కాపాడు జడ్జి సాయి మనోజ్ కుమార్ జడ్జి

నారాయణపేట అక్టోబర్ 29: బాలల రక్షణపై మాట్లాడు చెప్పు,కాపాడు విధానాన్ని అనుసరించా లని నారాయణపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ అన్నారు.సురక్షిత్ బచ్‌పన్ అభియాన్" లో భాగంగా నాల్గవ రోజు గురువారం "బోలో, బతావో, బచావో" అంశంపై నారాయణపేట మండలం జాజాపూర్ ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్, కార్యక్రమం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మాట చెప్పడం వల్ల ఒక బాల్యం రక్షించబడుతుంది. భయంతో మౌనంగా ఉండటం కాదు, ధైర్యంగా మాట్లాడటమే రక్షణకు మొదటి మెట్టు అని అన్నా రు. మంచి స్పర్శ, చెడు స్పర్శ అంటే ఏమిటో గుర్తిం చాలి. మీకు నచ్చని స్పర్శ జరిగినా, ఎవరైనా భయపె ట్టినా, అసభ్యంగా మాట్లా డినా వెంటనే బోలో అన్నా రు. ఆ తర్వాత మీ అమ్మ కు, నాన్నకు, టీచర్ కి, లేక చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి బతావో అన్నారు. అలా చెబితేనే మనం మిమ్మల్ని బచావోచేయగలుగుతామని తెలిపారు. బోలో (మాట్లాడండి) – నీకు ఏమైనా ఇద్దరు అనిపిస్తే, భయం పడకు, గట్టిగ చెప్పు. బటావో (చెప్పండి) – మీ పేరెంట్స్ కి, టీచర్ కి, పోలీస్ కి, 1098 చైల్డ్ లైన్ కి చెప్పు.బచావో (రక్షించు) – నిన్ను నువ్వు రక్షించు చేసుకో, వేరే పిల్లని కూడా రక్షించు చెయ్యి! ఇది కేవలం మూడు ముక్కల నినాదం కాదు, నేటి సమా జంలో ప్రతి ఒక్కరూ అల వర్చుకోవాల్సిన ఒక గొప్ప బాధ్యత అని న్యాయమూ ర్తిఅన్నారు. జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళా భద్రత చైతన్యం పై మాట్లా డుతూ మహిళల రక్షణ కేవలం ప్రభుత్వం లేదా పోలీసుల బాధ్యత మాత్ర మే కాదు. ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి ఈ విషయంలో భాగ స్వాములు కావాలి. మన ఇంట్లో ఉండే ఆడపిల్లలకు ధైర్యాన్ని ఇవ్వాలి, మగ పిల్లలకు తోటివారిని గౌర వించడం నేర్పించాలి అన్నారు. అప్పుడే ఈ "బోలో, బతావో, బచావో" అనే నినాదం నిజమైన విజయాన్ని అందుకుంటుం ది అన్నారు. ఈ సందర్భం గా పిల్లలందరూ నిలబడి బిగ్గరగా చెప్పండి – "నేను భయపడ్డాను... నేను చెప్తాను.. నా స్నేహితులని కాపాడుతాను... బోలో, బటావో, బచావో... నేను భయపడను. నేను మాట్లాడతాను. నేను నా స్నేహితులను రక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ సంగీత, చైల్డ్ డిపార్ట్మెంట్ కరిష్మా, నర్సిములు, భరోసా,సఖి సెంటర్ ప్రమీల, అశ్విని, కవిత, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, ప్యానల్ న్యాయవాదులు, పార లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

కరువుపై రాజకీయం తగదు..

ఎల్‌నినో ప్రభావమే ప్రధాన కారణం

రైతులు అధైర్యపడొద్దు.. నియోజకవర్గానికి రావాల్సిన ప్రతి పైసా తీసుకొస్తాం

కరువు నివారణకు ముందస్తు చర్యలు చేపడుతున్నాం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 29: కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న కరవు పరిస్థితులపై రాజకీయాలు చేయడం తగదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులకు ఎల్‌నినో ప్రభావం కూడా ఒక ప్రధాన కారణమని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కరవు పరిస్థితులు, రైతుల సమస్యలు, ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై వివరించారు.

ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం

ప్రస్తుతం నెలకొన్న కరవు పరిస్థితులు కేవలం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాలేదని, ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఎల్‌నినో ప్రభావం క్రమంగా పెరుగుతూ వాతావరణ పరిస్థితుల్లో మార్పులకు కారణమవుతుందని వివరించారు. ఈ ప్రభావం ప్రాంతాన్ని బట్టి వేర్వేరుగా ఉంటుందని, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులకు ఇది కూడా ఒక కారణమని పేర్కొన్నారు.

ప్రజలను ముందుగానే అప్రమత్తం చేశాం

కరవు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గత కొన్ని నెలలుగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నామని కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. పత్రికా ప్రకటనల ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించామని చెప్పారు. తాను నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ గ్రామాల్లోని పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తున్నానని, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నానని వెల్లడించారు.

రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేయొద్దు

కరవు పరిస్థితులపై కొందరు రాజకీయ లబ్ధి కోసం అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని, తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు.

రైతులకు అండగా ప్రభుత్వం.. తాగునీటికి ముందస్తు చర్యలు

కరవు పరిస్థితులను ముందుగానే గుర్తించి ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులను ఆదుకునేందుకు సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కరవు నివారణకు, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రతి రూపాయిని తీసుకొచ్చి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు.

అధికారంలోకి వస్తేనే బహుజనుల జీవితాల్లో మార్పు : బీఎస్పీ

వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్ బ్యూరో ప్రతినిధి : దశాబ్దాలుగా సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం పోరాడుతున్న బహుజనుల జీవితాల్లో నిజమైన మార్పు రావాలంటే అది రాజకీయ అధికారం ద్వారానే సాధ్యమని బహుజన్ సమాజ్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కృష్ణయ్య గౌడ్ అధ్యక్షతన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడంతోపాటుకొడంగల్ అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ డాక్టర్ వెంకటేశ్వర్లు మరణించడంతో ఆయనకు సంతాపంగా సమావేశం మౌనం పాటించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సయ్యద్ అమీర్, కట్టెల మల్లేశం మాట్లాడుతూ రాజకీయ అధికారమే సమస్త సమస్యల పరిష్కారానికి మాస్టర్ కీ అన్న అంబేద్కర్ ఆశయాల సాధనకు బీఎస్పీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. బహుజనులు కేవలం ఓటు బ్యాంకుగానే మిగిలిపోకుండా, పాలకుల స్థానంలో కూర్చున్నప్పుడే వారి సంక్షేమం, ప్రగతి పరిపూర్ణమవుతాయని అన్నారు. రాజకీయ అధికారం లభించినప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు సమాజంలో వివక్షతకు గురవుతున్న వర్గాలకు సామాజిక హోదా, ఆత్మగౌరవం లభిస్తాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీల భర్తీతో పాటు, బహుజన యువతకు స్వయం ఉపాధి పథకాలు, పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలు, భూమి లేని నిరుపేద బహుజనులకు సాగుభూమి, నివాస స్థలాల పంపిణీ చేయాలని, ఇది బహుజనుల కుటుంబాలలో స్థిరమైన ఆర్థిక భద్రతను తెస్తుందని అభిప్రాయపడ్డారు. అణచివేతకు గురవుతున్న వర్గాల రక్షణ కోసం ఉన్న చట్టాలను

సమర్థవంతంగా అమలు చేసి, అట్రాసిటీల నివారణ, మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, శాంతిభద్రతలను పటిష్టం చేయాలన్నారు.కేవలం సంక్షేమ పథకాలు, తాత్కాలిక హామీల వల్ల బహుజనుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావని, స్వయంపాలన, చట్టసభల్లో సరైన భాగస్వామ్యం లభించినప్పుడే విధాన నిర్ణయాలలో బహుజనుల స్వరానికి ప్రాతినిధ్యం దక్కుతుందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ అధికారంలో ఉన్న సమయంలో అమలు చేసిన అనేక విప్లవాత్మక సంక్షేమ, సామాజిక కార్యక్రమాలే దీనికి నిదర్శనమన్నారు.కాబట్టి, బహుజన వర్గాలు తమ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి, స్వయంపాలన దిశగా అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు.

నియోజకవర్గ కమిటీ ఎన్నిక

ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ తాండూర్ నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఇంచార్జీలుగా నవీన్ యాదవ్, కృష్ణయ్య గౌడ్, అధ్యక్షులుగా మ్యాతరి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా టిప్పర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర అనిల్, కార్యవర్గ సభ్యులుగా అడికె మల్లేష్, బహుజన వాలంటీర్ ఫోర్స్ కన్వీనర్ గా ఎం.శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన అవసరం

బాలబాలికల రక్షణకు చట్టంపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి: జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 29: విద్యార్థులు పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ సూచించారు. బాలబాలికల రక్షణకు చట్టాలు కల్పిస్తున్న హక్కులు, న్యాయ సహాయ సేవల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు.గురువారం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ విద్యార్థులకు చట్టంలోని ముఖ్యమైన అంశాలు, నిబంధనలు, శిక్షల గురించి వివరించారు.

బాలబాలికలకు చట్టపరమైన రక్షణ

18 ఏళ్లలోపు బాలబాలికలకు లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అమలులో ఉందని న్యాయమూర్తి తెలిపారు. విద్యార్థినులు సామాజిక మాధ్యమాలను ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.

అవసరమైనప్పుడు న్యాయ సేవలను సంప్రదించాలని సూచించారు.

వేధింపులు ఎదురైతే వెంటనే తెలియజేయాలి

ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ మాట్లాడుతూ విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మానసికంగా లేదా శారీరకంగా వేధింపులకు గురిచేస్తే వెంటనే తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు ఉంటాయని, బాధితులకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని వివరించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

న్యాయ సేవలపై అవగాహన

ఈ కార్యక్రమంలో ఉచిత న్యాయ సేవల న్యాయవాది కొప్పు కృష్ణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ తదితర న్యాయవాదులు పాల్గొని విద్యార్థులకు న్యాయ సేవలు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ మురళీధర్, స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ రెడ్డి, న్యాయవాదులు మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, మహేశ్వర్, నరేందర్, మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో 105వ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక మహోత్సవం

అక్టోబర్ 31న శ్రీ సత్యసాయి మందిరంలో పవిత్ర కార్యక్రమం..

అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకుల ఆహ్వానం

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 29: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నిర్వహిస్తున్న మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక మహోత్సవం 105వ కార్యక్రమం ఈ నెల 31వ తేదీ శనివారం కల్వకుర్తిలోని శ్రీ సత్యసాయి మందిరంలో వైభవంగా నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీ సత్యసాయి సేవా సమితుల ఆధ్వర్యంలో గత ఆరేళ్లుగా కొనసాగుతున్న ఈ పవిత్ర కార్యక్రమం ఇప్పటికే 104 కేంద్రాల్లో పూర్తికాగా, 105వ మహా రుద్రాభిషేకం నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య సందేశం, ఆధ్యాత్మిక స్ఫూర్తితో భక్తుల్లో భక్తి విశ్వాసాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ఐక్యత, సేవాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తిలో నిర్వహించే 105వ మహా రుద్రాభిషేకానికి రాష్ట్ర అధ్యక్షులు పి. గోపీకృష్ణతో పాటు సంస్థకు చెందిన పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

ఈ పవిత్ర మహా రుద్రాభిషేక మహోత్సవాన్ని స్వామివారి దివ్య పిలుపుగా భావించి, జిల్లాలోని అన్ని సమితులకు చెందిన సభ్యులు,

సాయి కుటుంబాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భక్తులందరూ పూర్తి కార్యక్రమంలో పాల్గొని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి పరిపూర్ణ అనుగ్రహ ఆశీస్సులు పొందాలని కోరారు. సాయి కుటుంబాల సభ్యులందరికీ హృదయపూర్వక ఆహ్వానం పలుకుతూ, భక్తుల ఐక్యతతో కూడిన భాగస్వామ్యం స్వామివారికి ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమ వివరాలుతేదీ: అక్టోబర్ 31, 2026, శనివారంసమయం: ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకువేదిక: శ్రీ సత్యసాయి మందిరం, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లానిర్వహణ: శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, నాగర్‌కర్నూల్ జిల్లాఓం శ్రీ సాయిరాం.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

జాజాపూర్ లో అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్

నారాయణపేట అక్టోబర్ 29:నారాయణపేట మండ లం జాజాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సంక్షేమ సేవలు, ప్రభుత్వ పథకాల అమలు తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సంద ర్భంగా అంగన్‌వాడీ టీచర్ల ను చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు, వారి బరువు, ఎదుగుదల, ప్రతిరోజూ అందిస్తున్న పోషకాహారం, గుడ్లు, పాలు పంపిణీ, ప్రభుత్వం నిర్దేశించిన రోజు వారీ మెనూ అమలు తది తర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గర్భిణులు, బాలిం తలకు అందిస్తున్న పౌష్టికా హారం, ఇతర సంక్షేమ ప్రయోజనాల పంపిణీ తీరును సమీక్షించారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులతో ముచ్చటించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకు న్నారు. పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, సమతుల్య పోషకాహారాన్ని తప్పనిసరిగా అందించాల ని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. పోషకాహార పంపిణీలో ఎలాంటి నిర్ల క్ష్యం వహించరాదని, ప్రభు త్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న పోషకాహార నిల్వల ను, స్టాక్ రిజిస్టర్లను పరిశీ లించి, సరుకుల నిల్వలు, పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారు ల ఆరోగ్య పరిరక్షణ, సంపూర్ణ ఎదుగుదల, పోషకాహార లోపాల నివా రణలో అంగన్‌వాడీ కేంద్రా లు కీలక పాత్ర పోషిస్తా యని ఆయన పేర్కొన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు అర్హు లందరికీ సక్రమంగా అందే లా సిబ్బంది బాధ్యతాయు తంగా విధులు నిర్వహించా లని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణలో పరిశుభ్రతకు ప్రాధాన్యత నిస్తూ, పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యకర మైన భవిష్యత్తుకు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఎన్‌హెచ్‌ఎం కింద 33 కేటగిరీల పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల

అభ్యంతరాల స్వీకరణకు అక్టోబర్ 30 చివరి గడువు

భూపాలపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ కింద భర్తీ చేయనున్న 33 వివిధ కేటగిరీల పోస్టులకు సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం విడుదల చేసింది. ఎఫ్-25 నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట www. bhoopalapally. telangana.gov.in a లో లేదా ఐడీఓసీ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ నోటీసు బోర్డులో పరిశీలించవచ్చని అధికారులు తెలిపారు.మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు సంబంధిత ఆధారాలతో ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ఐడీఓసీ, భూపాలపల్లిలో సమర్పించాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే అభ్యంతరాలను స్వీకరించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 1 నుంచి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులు

విద్యార్థులందరూ హాజరుకావాలి: ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్

భూపాలపల్లి , (లోకల్ గైడ్ ప్రతినిధి) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ కౌన్సెలింగ్ తరగతులు నవంబర్ 1 నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్, కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజు తెలిపారు. నవంబర్ నుంచి జనవరి వరకు ప్రతి ఆదివారం తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు నిర్ణీత తేదీల్లో తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఇంకా జిరాక్స్ సర్టిఫికెట్లు సమర్పించని విద్యార్థులు తమ ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను తీసుకువచ్చి తరగతులకు హాజరుకావాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

-మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యానాయక్.

ఆమనగల్లు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులపై చైర్మన్ పత్య నాయక్ పర్యవేక్షణ.

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 29: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ హత్య నాయక్ కోరారు. పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్ గురువారం పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు. పట్టణంలో ఎక్కడైనా పారిశుద్ధ్య లోపాలు కనిపిస్తే వెంటనే సంబంధిత మున్సిపల్ సిబ్బందికి తెలియజేయాలన్నారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని వీధులు, నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది నిరంతరం పనిచేయాలని చైర్మన్ పత్య నాయక్ అధికారులకు సూచించారు. చెత్త పేరుకుపోకుండా చూడాలని, పారిశు ధ్ధ్య సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మున్సిపాలిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆయన కోరారు. పట్టణ పరిశుభ్రతను కాపాడటం మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే ఆమనగల్లు పట్టణాన్ని మరింత పరిశు భ్రంగా ఉంచుకోవచ్చని చైర్మన్ పత్య నాయక్ తెలిపారు.

పట్టభద్రులందరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి.

నవంబర్ 6 వరకు గడువు.. అవకాశాన్ని సద్వినియోగంచేసుకోండి

తుంగతుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కు కోసం ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ గురువారం పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు . పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున, చివరి తేదీ కోసం వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఓటు ప్రజాస్వామ్యంలో కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేందుకు ముందుగానే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. అవసరమైన సంబంధిత ధ్రువపత్రాలను సిద్ధం చేసుకొని సమీపంలోని ఆన్‌లైన్ కేంద్రంలో ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి.

ఫారం- 18 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి ,డూప్లికేట్ ఓట్లను తిరస్కరించాలి.

అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓటరు నమోదు దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, అర్హులైన పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గురువారం ఆయన నల్లగొండ కలెక్టర్ వరంగల్- ఖమ్మం- నల్గొండ ఆర్వో ఛాంబర్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాల ఈ ఆర్ వోలు, ఆర్డీవోలతో పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో నల్లగొండ జిల్లా ముందుండడం పట్ల జిల్లా కలెక్టర్ ఈ ఆర్ ఓలు,సిబ్బందిని అభినందించారు.యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లోనూ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.దరఖాస్తుల పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలని, ఓటరు నమోదు కై దరఖాస్తులు అందిన వెంటనే వాటిని క్షున్నంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. పట్టభద్రుల విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, మార్కుల మెమోలు, ప్రొవిజనల్ సర్టిఫికెట్లు, ఉద్యోగుల సర్టిఫికెట్లను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా పరిశీలించాలని , అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.విశ్వవిద్యాలయాల ద్వారా జారీ చేసిన డిగ్రీ ధ్రువీకరణ పత్రాలు సైతం జాగ్రత్తగా పరిశీలించాలని చెప్పారు.ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలని, డూప్లికేట్ ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం తిరస్కరించాలనిస్పష్టం చేశారు. బీఎల్‌ఓలు ఓటర్ల నివాస వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, విద్యార్హతల ధ్రువీకరణను సంబంధిత అధికారులు పరిశీలించాలని తెలిపారు .పోలింగ్ కేంద్రాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటర్లకు అందుబాటులో ఉండేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులకు వారి నివాస ప్రాంతాలకు సమీపంలోని పోలింగ్ కేంద్రాలను కేటాయించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. ఓటర్ల చిరునామా మార్పులకు సంబంధించిన దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. ముసాయిదా ఓటరు జాబితాలోని వివరాలను, ఓటరు చీటీలను పరిశీలించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు.అలాగే, ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, జంబో బ్యాలెట్ బాక్సుల లభ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ జిల్లాలోనైనా సామగ్రి కొరత ఉంటే వెంటనే తెలియజేయాలని, అవస రమైన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డిటిసి లోని కంప్యూటర్ కేంద్రంలో 20 కంప్యూటర్లను ఏర్పాటు చేసి, సిబ్బందితో రెండు షిఫ్టుల్లో రాత్రింబవళ్లు దరఖాస్తుల పరిశీలన చేస్తున్నట్లు వివరించారు.ఎంజీ యూనివర్సిటీ విద్యార్థుల సహకారం తీసుకుంటున్నామని, ఆర్డీఓ స్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఓటరు నమోదు సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, ట్రైనీ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, ఉమ్మడి జిల్లాల ఈ ఆర్ ఓ లు ,(ఆర్డీవోలు),ఏ ఈ ఆర్ ఓ లు (తహసిల్దారులు), ఎన్నికల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

గొర్రెలు,మేకలకు నీటి తొట్ల ను ఏర్పాటు చేయాలి: మద్దెపురం రాజు

పాతతొట్ల కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 29 (లోకల్ గైడ్) : ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాల నేపథ్యంలో గొర్రెలు,మేకలకు తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపిఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో కొత్తగా నీటి తొట్లు ఏర్పాటు చేయడంతోపాటు,ఇప్పటికే ఉన్న పాత నీటి తొట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.గురువారం చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగిన జీఎంపిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మద్దెపురం రాజు మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న గొల్ల,కురుమ కుటుంబాలకు పశువుల తాగునీటి సమస్య ప్రధాన ఇబ్బందిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా వేసవికాలంలో ఉష్ణోగ్రతలు పెరిగి,నీటి వనరులు ఎండిపోతే పశువులకు తాగునీరు అందించడం పెంపకందారులకు భారంగా మారుతుందని పేర్కొన్నారు.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ముందస్తు చర్యలు అవసరంఎల్ నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు,వర్షపాత సరళిలో మార్పులు సంభవించే అవకాశం ఉందని,అయితే దాని ప్రభావం ప్రాంతాన్ని బట్టి మారుతుందని రాజు పేర్కొన్నారు.వాతావరణ మార్పులతో పాటు ఎండ తీవ్రత,నీటి వనరుల కొరత ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గొర్రెలు,మేకల సంరక్షణకు ప్రభుత్వం ముందుగానే ప్రణాళిక రూపొందించాలని కోరారు.పశువులకు తాగునీరు అందకపోతే వాటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటంతోపాటు,పెంపకందారులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రభుత్వం, గ్రామ పంచాయతీలు సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామంలో గొర్రెలు,మేకలకు అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నూతన నీటి తొట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.పాడైపోయిన పాత తొట్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని,వాటికి నిరంతరం నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నీటి తొట్లను పరిశు భ్రంగా నిర్వహిస్తూ పశువులకు సురక్షితమైన తాగునీరు అందించాలని కోరారు.గొర్రెలు,మేకల పెంపకం గ్రామీణ పేద కుటుంబాలకు ప్రధాన జీవనాధారమని,వాటి సంరక్షణకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.సంబంధిత శాఖల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు కేటాయించి,నీటి తొట్ల నిర్మాణం,మరమ్మతుల పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామంలో నీటి తొట్లు ఏర్పాటు చేయాలి.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పశువుల సంరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలి.అని మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ల గౌరవ అధ్యక్షుడు బండారు నర్సింహ్మ,కల్లూరి మల్లేశం జిల్లా కార్యదర్శి,రాష్ట్ర కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ్మ,కొండె శ్రీశైలం,జిల్లా కమిటీ సభ్యులు గునమోని అయిలయ్య,బీమగోని బాలరాజు,పాక జహంగీర్,గాజుల అంజయ్య,జెనిగల యాదయ్య,శెట్టయ్య,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సింగూర్ నీటి నిర్వహణ నుంచి రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల వరకు..

నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి

లోకల్ గైడ్ /సంగారెడ్డి : ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, దాని ప్రభావంతో ప్రజలకు, రైతులకు కలిగే నష్టాలను ముందుగానే అరికట్టేలా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కోరారు.సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, తాగునీరు, సాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పలు సమస్యలపై ప్రజలను నేరుగా కలెక్టర్ వద్దకు తీసుకెళ్లి, వారి ఇబ్బందులను వివరించారు.సింగూర్ ప్రాజెక్టు నీటి నిర్వహణలో ముందస్తు ప్రణాళిక, దూరదృష్టి లోపించడం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్య తలెత్తే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావం ఉంటుందని తెలిసినప్పటికీ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటిని వినియోగించడంలో తగిన ప్రణాళికలు రూపొందించలేదని అన్నారు. సముద్రాలపై వంతెనలు నిర్మించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ప్రస్తుత కాలంలో, సింగూర్ ఆనకట్ట రివెట్‌మెంట్ మరమ్మతుల కోసం ప్రత్యామ్నాయ ఆధునిక సాంకేతిక పద్ధతులను ఎందుకు వినియోగించలేదని అన్నారు. హనుమాన్ నగర్, చేర్యాల, ఆరుట్ల, బ్యాతల్ గ్రామాలకు సంబంధించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణం కోసం స్థలం ఇచ్చిన వారికి లబ్ధిదారుల ఎంపికలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా పూర్తికాని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరు చేసి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట కొత్త బోర్లు వేయడంతోపాటు ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.రైతులకు ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం కింద సరఫరా అవుతున్న విద్యుత్‌తో వ్యవసాయ బోర్ల ద్వారా తోడుతున్న నీటిని బీర్ ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రస్తావించారు. అంశాలపై సంబంధిత అధికారులు విచారణ జరపాలని కోరారు. బీర్ ఫ్యాక్టరీలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బొబ్బిలిగామ, ఏటిగడ్డ సంఘం, మాలపాడు గ్రామాల మీదుగా వెళ్లే రహదారులు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రహదారులకు కనీసం వెట్‌మిక్స్‌తోనైనా తక్షణ మరమ్మతులు చేపట్టి ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.అలాగే రేజింతల్ రోడ్డు, అనంతసాగర్ నుంచి సైదాపూర్ రోడ్డు, సిద్దాపూర్ నుంచి మారేపల్లి రోడ్డు సహా నియోజకవర్గంలోని పలు రహదారులు అధ్వానంగా మారాయని వివరించారు. గుంతలు, గతుకులతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నందున సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, దెబ్బతిన్న రహదారులను గుర్తించాలని కోరారు. వెట్‌మిక్స్, అవసరమైన ఇతర మరమ్మతు పనులు చేపట్టి రహదారులను ప్రయాణానికి అనువుగా మార్చాలని సూచించారు. సంగారెడ్డి నుంచి మదీనాగూడ వరకు జాతీయ రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. అక్టోబర్‌లోగా పూర్తికావాల్సిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, పనుల్లో జాప్యానికి కారణాలను గుర్తించి, నిర్మాణ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.. వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా గత ఏడాదికి సంబంధించిన సన్న వడ్ల బోనస్ కింద రైతులకు చెల్లించాల్సిన రూ.500 బకాయిలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అర్హులైన రైతులకు బకాయిలను త్వరితగతిన చెల్లించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, నాణ్యమైన విద్యుత్ అందక వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని, పంటలు ఎండిపోయే పరిస్థితులు నెలకొంటున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కుల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా పెండింగ్‌లో ఉన్న చెక్కులను త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 823 ప్రతిపాదనలు సమర్పించగా, ఇప్పటివరకు 207 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. మిగిలిన 616 ఇళ్లను కూడా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసి పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చాలని కలెక్టర్‌ను కోరారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా తొమ్మిది ఎస్సీ కమ్యూనిటీ భవనాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. ఈ భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వి.బి.-జి. రామ్‌జీ పథకం కింద నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే సమర్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన పనులను గుర్తించి, నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, గృహ నిర్మాణాలు, రైతుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఎమ్మెల్యే వివరించారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకుని, వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, పూర్తికాని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎల్నినో ప్రభావం దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలు వేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం రూరల్ మండలం చింతపల్లిలో రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్- 29: లోకల్ గైడ్ : ఎల్నినో ప్రభావం వలన వర్షభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాలు తగ్గడం, వచ్చే ఏడాది ఆగస్టు వరకు వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున కూరగాయలు, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని తేమతో పండే పంటలను ఎంచుకోవాలని అన్నారు. పశువుల దాణా సమస్య తలెత్తకుండా ఉచిత పశుగ్రాస విత్తనాల కిట్లను అందిస్తున్నామని అన్నారు. వర్షభావం దృష్ట్యా ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు రూ. 308 ల కూలీతో ఎక్కువ పనిదినాలు కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను, రైతులను వేధిస్తున్న కోతుల బెడదపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, తగిన నివారణ చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. ప్రాంతీయంగా వలస వస్తున్న నైజీరియా కొంగలు సంరక్షణ కోసం అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను చేస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికీ మొదటి, రెండో విడతలు మంజూరయ్యాయని, మూడో, నాలుగో, ఐదో విడతలు మంజూరు అవుతాయని, ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎంబిసి ఎన్నికల దృష్ట్యా, అక్టోబర్ 31, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఫారమ్-18 ద్వారా వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటరుగా నమోదు కు నవంబర్ 6 వరకు మాత్రమే గడువు ఉందని తెలిపారు. ఓటరు లిస్టులో నమోదు చేసుకున్న, గ్రాడ్యుయేట్ ఎన్నికలకు దరఖాస్తు తప్పనిసరి అని తెలిపారు. సంబంధిత తహసీల్దార్ కార్యాలయం, బూత్ స్థాయి అధికారిని సంప్రదించాలని, ఆన్లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో రైతులడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. వ్యవసాయ, ఉద్యానవన, ఇరిగేషన్ శాఖల అధికారులు రైతులకు ఎల్నినో ప్రభావం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, ఇరిగేషన్ డిఈ రాజేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, ఎంపీడీవో రవికుమార్, వ్యవసాయ అధికారి సురేష్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్--2026కు సంగారెడ్డి జిల్లా నుంచి 11 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఐదుగురు సర్పంచులు

జాతీయ స్థాయి కార్యక్రమానికి తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాలంటీర్ల ఎంపిక

లోకల్ గైడ్ /సంగారెడ్డి : గుజరాత్‌లోని కెవడియాలో అక్టోబర్ 31న నిర్వహించనున్న రాష్ట్రీయ ఏక్తా దివస్--2026 జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనేందుకు సంగారెడ్డి జిల్లా నుంచి 11 మంది జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు, ఐదుగురు సర్పంచులు ఎంపికయ్యారని,వీరిలో తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డికి చెందిన 11 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉండటం కళాశాలకు, జిల్లాకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారు.సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ సమైక్యతను చాటిచెప్పే ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని ఆమె పేర్కొన్నారు. ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం మరింత పెంపొందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన సమన్వయ బాధ్యతలను సంగారెడ్డి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపిక కావడంపై కళాశాల అధ్యాపక బృందం, కళాశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ అవకాశం యువతకు దేశ ఐక్యత, జాతీయ సమగ్రత పట్ల మరింత అవగాహన కల్పిస్తుందని పేర్కొన్నారు.

కామారెడ్డి జిల్లాలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం



లోకల్ గైడ్ (29అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : ప్రజలకు జిల్లా కేంద్రంలోనే మెరుగైన ఆధార్ సేవలు అందుబాటులోకి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రం హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయానికి అనుబంధంగా పనిచేస్తుందని, ప్రజలకు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవరణలతో పాటు ఇతర ఆధార్ సంబంధిత సేవలను సులభంగా అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న 14 జిల్లాల్లో కామారెడ్డి 12వ జిల్లాగా నిలిచిందని తెలిపారు. సాధారణ ఆధార్ కేంద్రాలతో పోలిస్తే ఈ కేంద్రంలో మరిన్ని ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. ఆధార్‌కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం, నిలిపివేయబడిన ఆధార్ నంబర్లకు సంబంధించిన సమస్యల పరిష్కార ప్రక్రియ వంటి సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. గతంలో ఆధార్‌కు సంబంధించిన కొన్ని ప్రత్యేక సేవలు పొందేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా ఆధార్ సేవలు అందించేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఖ×ణూ×) తరపున ప్రత్యేక అధికారి కూడా ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ సంబంధిత సమస్యల పరిష్కారంలో ఈ కేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెప్సీబా రాణి, ఈడియం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

వ్యక్తిగత పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పశువులకు నాణ్యమైన పచ్చిమేత.. పశుపోషకులకు ఆర్థిక ప్రయోజనం

జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వసంతకుమారి

లోకల్ గైడ్ /సంగారెడ్డి : పశువులకు ఏడాది పొడవునా నాణ్యమైన పచ్చిమేత అందుబాటులో ఉంచడంతో పాటు పశు పోషకులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ప్రభుత్వం వ్యక్తిగత పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం అమలు చేస్తోందని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వసంతకుమారి తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన రైతులు తమ భూముల్లో పశుగ్రాస పంటలను సాగు చేసుకుని పశువులకు అవసరమైన మేతను సొంతంగా సమకూర్చుకోవచ్చని పేర్కొన్నారు. పశువులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పాల ఉత్పత్తిని పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.పశుగ్రాసాన్ని సొంతంగా సాగు చేసుకోవడం వల్ల బయట నుంచి మేత కొనుగోలు చేయాల్సిన అవసరం తగ్గి, పశుపోషణ ఖర్చులను నియంత్రించు కోవచ్చని వివరించారు. తద్వారా రైతులకు అదనపు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కింద పశుగ్రాస సాగుకు అనువైన భూమి, అవసరమైన నీటి వసతి కలిగిన రైతులు అర్హత ప్రమాణాలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పశుగ్రాస సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు సామగ్రికి సంబంధించి వీబి జీ రామ్ జీ, ప్ర భుత్వ మార్గదర్శకాల ప్రకారం సహాయం అందించే అవకాశం ఉంటుంది. రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా అనువైన పశుగ్రాస పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ప్రభుత్వ సబ్సిడీ వివరాల కోసం సమీపంలోని పశువైద్యశాల లేదా సంబంధిత పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వసంతకుమారి కోరారు.

విద్య, ఉద్యోగాలు, పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ తప్పనిసరి - తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబర్ 29: లోకల్ గైడ్: తెలంగాణలో విద్య, ఉద్యోగ నియామకాలు, పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణను కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి బోయి విజయేంద్ర మెమో నం.1628/ఎస్సీడీ/పీవోఏ.ఏ2/2026ను జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీని ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ సిఫారసుల మేరకు ప్రభుత్వం 2025 ఏప్రిల్ 14న ూాష్ చీశ.15 శీట 2025 ద్వారా ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులను జారీ చేసింది. దీని ప్రకారం ఎస్సీలో ఉన్న 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించింది.- గ్రూప్-ూ: 15 ఉపకులాలు - 1% రిజర్వేషన్- గ్రూప్-దీ: 18 ఉపకులాలు - 9% రిజర్వేషన్- గ్రూప్-జ: 26 ఉపకులాలు - 5% రిజర్వేషన్

మొత్తం 15% రిజర్వేషన్‌ను ఈ మూడు గ్రూపులకు కేటాయించింది.

అయితే, కొన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, యూనివర్సిటీలు, జిల్లా కలెక్టరేట్లు ఈ వర్గీకరణను ముఖ్యంగా పదోన్నతుల విషయంలో అమలు చేయడం లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ విషయంపై మాదిగ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ చింత˜కింది కసీం ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై మంత్రి కూడా లేఖ రాయడంతో ప్రభుత్వం స్పందించింది.గతంలో 25.11.2025న ఇచ్చిన మెమో నం.1762లో ఇచ్చిన ఆదేశాలను మళ్లీ పునరుద్ఘాటిస్తూ తాజా మెమోను జారీ చేసింది.

తాజా ఆదేశాల్లోని ముఖ్యాంశాలు:

. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ సంస్థలు, యూనివర్సిటీలు, అటానమస్ బాడీలు, జిల్లా కలెక్టర్లు ఎస్సీ వర్గీకరణను తప్పనిసరిగా పాటించాలి. ఎటువంటి మినహాయింపు లేకుండా అన్ని రకాల నియామకాలు, బదిలీ ద్వారా నియామకాలు, పదోన్నతులు, విద్యా సంస్థల్లో (ప్రవేశాలలో ఈ వర్గీకరణను అమలు చేయాలి. . ముఖ్యంగా పదోన్నతుల్లో కూడా రోస్టర్ పాయింట్ల ప్రకారం గ్రూప్-ూ, దీ, జ లకు కేటాయించిన రిజర్వేషన్ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని స్పష్టం చేసింది.ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ప్రభుత్వం పరోక్షంగా హెచ్చరించింది.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.

బోగస్ ధ్రువపత్రాలు సమర్పిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

ఓటరు నమోదు ప్రక్రియలో అక్రమాలకు తావు లేకుండా చూడాలి.

రాజేంద్రనగర్ ఆర్డీఓ, తహసీల్దార్లు, శంషాబాద్ మున్సిపల్ అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశాలు.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): ఎమ్మెల్సీ ఓటర్ నమోదు దరఖాస్తుల ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎవరైనా భోగస్ ధ్రువపత్రాలు సమర్పిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం, శంషాబాద్ మున్సిపల్ కార్యాలయాలను సందర్శించారు. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా దరఖాస్తుదారులు సమర్పించిన ఫారం-18లు, డిగ్రీ సర్టిఫికెట్లు, ఇతర విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం సమర్పించిన ప్రతి ఫారం-18లోని వివరాలను, జత చేసిన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి ప్రామాణికతను నిర్ధారించాలని సూచించారు. దరఖాస్తుదారుల విద్యార్హతలు, డిగ్రీ సర్టిఫికెట్లు, ఇతర సంబంధిత పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాజేంద్రనగర్ ఆర్డీఓ, రాజేంద్రనగర్ మరియు శంషాబాద్ తహసీల్దార్లు, శంషాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని, సమర్పించిన ధ్రువపత్రాలు నిజమైనవా, సంబంధిత దరఖాస్తుదారులకు చెందినవా అనే విషయాలను నిర్ధారించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాలు, విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాల మధ్య ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి, అవసరమైన ధ్రువీకరణ చేపట్టాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎవరైనా దరఖాస్తుదారులు నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, బోగస్ ధ్రువపత్రాలు లేదా ఇతర తప్పుడు పత్రాలను సమర్పించి ఓటరు నమోదుకు ప్రయత్నించినట్లు గుర్తిస్తే, అటువంటి వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహసీల్దార్ రాములు, శంషాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, శంషాబాద్ తహసీల్దార్ అమరలింగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలుగా ముగ్గురు అధ్యాపకుల్లేరు. ఉత్తీర్ణత సాధించేది ఎలా.

షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఈడిపి విద్యార్థుల ఆవేదన

మూడు సబ్జెక్టులకు బోధకుల కొరత.. పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ ఆగ్రహం

(లోకల్ గైడ్ షాద్ నగర్) : ప్రభుత్వ కళాశాలలో చేరి ఉన్నత విద్య అభ్యసించాలనే పేద విద్యార్థుల ఆశలకు అధ్యాపకుల కొరత అడ్డంకిగా మారుతోంది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫార్మాస్యూటికల్స్ మాన్యుఫాక్చరింగ్ అండ్ క్వాలిటీ (ూజుణూ) కోర్సు చదువుతున్న విద్యార్థులు బోధకులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోర్సు ప్రారంభమైనప్పటి నుంచి సుమారు ఆరు నెలలు గడుస్తున్నా కీలక సబ్జెక్టులకు అధ్యాపకులను నియమించలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నవంబర్ 11 నుంచి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానుండగా, బోధన లేకుండా ఉత్తీర్ణత ఎలా సాధించాలని ప్రశ్నిస్తున్నారు.

3 అధ్యాపకులు లేక.. చదువు ముందుకు సాగేది ఎలా?

షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది కొత్తగా ప్రారంభించిన ఏఈడిపి కోర్సులో 15 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే, ఈ కోర్సుకు సంబంధించి జి.ఎం.పి, ఈహెచ్ఎస్, పి పి సబ్జెక్టులకు అధ్యాపకులు అందుబాటులో లేరని విద్యార్థులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇంగ్లిష్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు మాత్రమే బోధన కొనసాగుతోందని, మిగతా సబ్జెక్టులపై సరైన అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు.కోర్సులో చేరినప్పటి నుంచే అధ్యాపకుల కొరత ఉందని, ఈ సమస్యను పలుమార్లు కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లామని విద్యార్థులు తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆరోపించారు.

రూ.12,700 ఫీజు చెల్లించి.. బోధన కోసం ఎదురుచూపులు

ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ కోసం రూ.12,700 ఫీజు చెల్లించాలని సూచించారని విద్యార్థులు తెలిపారు. నిబంధనల ప్రకారం ఫీజులు చెల్లిస్తూ చదువుకుంటున్న తమకు అవసరమైన బోధన అందించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రైవేటు కళాశాలల్లో చదివే ఆర్థిక స్థోమత లేక ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరుతున్నారని, ఇక్కడ కూడా అధ్యాపకులు లేకపోతే తమ భవిష్యత్తు ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారు.

పరీక్షలు సమీపిస్తున్నా స్పందనేది

నవంబర్ 11 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల్లో ఆందోళన పెరుగుతోంది. కీలక సబ్జెక్టులకు బోధన లేకపోవడంతో పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో అర్థం కావడం లేదని చెబుతున్నారు. సిలబస్‌పై పూర్తిస్థాయి అవగాహన లేకుండా పరీక్షలు రాస్తే ఫలితాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే గెస్ట్ ఫ్యాకల్టీని నియమించి బోధన ప్రారంభించాలని, పరీక్షలకు సిద్ధమయ్యేందుకు తగిన సమయం కల్పించేలా సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతున్నారు.

పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా...ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్

విద్యార్థుల సమస్యను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ వారితో కలిసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలలుగా అధ్యాపకుల కొరత కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలోనైనా స్పందించి అవసరమైన అధ్యాపకులను నియమించాలని డిమాండ్ చేశారు.ఒకవైపు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యాబోధన అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతుండగా, మరోవైపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన అందకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులు మొదటి నుంచే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపకపోవడం సమంజసం కాదని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. +ఫీూ, జుఊూ, ూూ సబ్జెక్టులకు తక్షణమే గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని, విద్యార్థులకు పూర్తిస్థాయి బోధన అందించాలని కోరారు.

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించాలి.

స్థానిక ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపీట వేస్తూ సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలకు ఎనలేని సేవలు అందిస్తున్న దాఖలాలు ఉన్నాయి. కానీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాత్రం సమస్యలు తీష్ట వేశాయని ఆకాష్ నాయక్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే శంకరన్న ఈ సమస్యను ప్రత్యేక చొరవ చూపి పరిష్కార మార్గం చూపాలని కోరారు. స్థానికంగా ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల తరహాలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు.అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థులు నష్టపోకుండా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, పరీక్షల వాయిదా అంశాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు కల్పించడం మాత్రమే కాకుండా, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడం కూడా ముఖ్యమేనని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధ్యాపకులను నియమిస్తారా? విద్యార్థుల అభ్యర్థన మేరకు పరీక్షలను వాయిదా వేస్తారా? అనేది వేచి చూడాలి.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

జాతీయ పోటీలకు ఎంపికైన నవీన్ నాయక్

నారాయణపేట అక్టోబర్ 29: జాతీయ స్థాయి జూని యర్ కబడ్డీకి నారాయణ పేట జిల్లా విద్యార్థి నవీన్ నాయక్ ఎంపిక అయ్యారు. ఈనెల 2 నుండి 5 వరకు వేములవాడ సిరిసిల్ల జిల్లా లో జరిగిన జూనియర్ బాలుర కబడ్డీ టోర్నమెంటు లో నవీన్ నాయక్ నారా యణపేటపేట జిల్లాకు ప్రాతినిధ్యం వహించి 33 జిల్లాల కబడ్డీ టోర్నమెంటు లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన ట్లు కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నారశీ వెంకటప్ప తెలిపారు. నవీన్ నాయక్ ఎంపిక పట్ల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గవి నోల్ల బాలకృష్ణ రెడ్డి, అధ్య క్షులు గోటూరు నాగేశ్వర్ రెడ్డి నారాయణపేట జిల్లా కబడ్డీ సంఘం పెద్దలు అభి నందనలు తెలియజేశారు.

ఎన్ ఎచ్ ఎం ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి

కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్

నారాయణపేట అక్టోబర్ 29 : గత రెండు దశాబ్దాలు గా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతభత్యా లలో ని కేంద్ర ప్రభుత్వ వాటాల నుండి కూడా కోతలు విధిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలనికేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్.గత 17 రోజులు గా రాష్ట్రవ్యాప్తంగా తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరిం చాలని తమ ఉద్యోగుల జీతాలలో రాష్ట్ర ప్రభుత్వ వాటాలను విడుదల చేయాలని అన్నారు. రెండు దశాబ్దాలుగా బకాయిపడిన ఇంక్రిమెంట్లను అలవెన్స్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయా లని అన్ని జిల్లా కేంద్రాలలో ఆందోళన చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ కింద కాంటాక్ట్ బేసిస్ మీద అపాయింట్ అయిన స్వీపర్ నుండి మొదలుకొని డాక్టర్ల వరకు దాదాపు 15 వేల నుండి 20,000 మంది రోడ్డున పడిన తరుణాన కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారిని గాలికొ దిలి నిర్లక్ష్యం చేస్తున్న వైఖరి ని ఖండించారు. నారాయ ణపేట జిల్లా కేంద్రంలో కూడా జిల్లా వ్యాప్తంగా దాదాపు 1750 మంది ఉద్యోగులు గత 20 సంవత్సరాలుగా మొదలు కొని మొన్న మొన్నటి వరకు అపాయింట్ కాబడిన డాక్టర్లు ఫార్మసిస్టులు హెల్త్ అసిస్టెంట్లు 8 ఏఎన్ఎంలు రికార్డు అసిస్టెంట్లు స్వీపర్లు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రిలే నిరాహార దీక్షలు చేస్తుండ దం మరి ఈ జిల్లాకు చెందిన మంత్రి దృష్టిలో కూడా వారు పడకపోవడం విచారకరమని అన్నారు. ఈ జిల్లాకే చెందిన ముఖ్యమంత్రి వారి కోరికలను నిర్లక్ష్యం చేయడము ఈ జిల్లాలోని ఎమ్మెల్యేలు వారిని పట్టిం చుకోకపోవడం చాలా విడ్డూరమని అన్నారు. వారి సమంజసమైన న్యాయమై న కోరికలు నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే ఈ ఉద్యమానికి ఇప్పటికే మద్దతు తెలిపిన బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.

పోలీస్ కళాబృందంచే అవగాహన సదస్సు.

(లోకల్ గైడ్ 29అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : ప్రేమలు మోసాలు-మైనర్ డ్రైవింగ్--మాదక ద్రవ్యాల నిర్మూలన--సైబర్ నేరాలలిమైనర్ల పై జరుగు నేరాలు తీసుకోవలిసిన జాగ్రత్తలు మరియు వివిధ సామజిక అంశముల కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశానుసారం పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 మాదక ద్రవ్యాల టోల్ ఫ్రీ నం 1908 షి టీమ్ నం 8712686094 అత్యవసర సమయంలో అన్ని ఎమ్మార్జెనేసిల కొరకు డైల్ 112 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని మంచి లక్ష్యంతో చదువు కోవాలని ఏచిన్న పొరపాటు చేసిన జీవితాలు నాశనం అవుతాయని తల్లి తండ్రులు మరియు అధ్యాపకులు చెప్పినట్టు వినాలని ఎవరిని నమ్మి మోసపోవద్దని మూఢ నమ్మకాలు నమ్మ వద్దు టెక్నాలజీ సైన్స్ ను నమ్మాలని ఎటువంటి చిన్న నేరాలకు పాల్పడవద్దని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్స్ ఖ.శేషారావు,రాజం.ప్రభాకర్ ఖ.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈకార్యక్రమంలో కామారెడ్డి షి టీమ్ పని తీరు మహిళాలకు రక్షణ పట్ల పని చేయు విధానం ఫోక్సో కేసులు గురించి మైనర్ నేరాలపై భౌజ.సౌజన్య మేడం,రాజం.భూమయ్య.భాను మానవ అక్రమ రవాణా జరిగే-సాఖ విధానం,రాజ.రాజేందర్ వివరించినారు పాఠశాల హెడ్ మాస్టర్ గారు మరియు ఉపాధ్యాయలు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ధన్యవాదములు సార్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి..కొమిరిశెట్టి సాయిబాబా

నవంబర్ 6లోగా అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు కావాలి

శేరిలింగంపల్లి, అక్టోబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అధ్యక్షతన గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ.. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులందరికీ అవగాహన కల్పించి ఓటరుగా నమోదు చేయించాలని, గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం తిరిగి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి నాయకుడు తన కుటుంబం నుంచే నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి, కాలనీలు, డివిజన్లలోని పట్టభద్రులను గుర్తించి నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 6 చివరి తేదీ కావడంతో సమయం వృథా చేయకుండా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని పేర్కొంటూ, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలు, యువతకు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంజమ్మ, దార్గుపల్లి నరేష్, షామ్లెట్ శ్రీనివాస్, నరేష్ సింగ్, అనిల్ సింగ్, దార్గుపల్లి పరమేష్, కృష్ణారావు, తాహెర్, బురాన్, ఖాదర్ ఖాన్, బాలమణి, మాధవి, అజయ్ గౌడ్, అజీమ్, లాయిక్, మక్బుల్ తదితర బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై భవిష్యత్ పోరాటాలకు నల్లగొండ లో జరిగే 36వ. అఖిలభారత కిసాన్ మహాసభలో కార్యాచరణ .

15న బహిరంగ సభ.

అఖిలభారత జాతీయ కార్యదర్శి విజ్జు కృష్ణన్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరగనున్న 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభల సందర్భంగా 15న జరుగు బహిరంగ సభ స్థలాన్ని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర కోశాధికారి మూడో శోభనాయక్,జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డితో కలిసి సభా ఏర్పాట్లను సమీక్షించారు.అనంతరం మీడియాతో విజ్జు కృష్ణన్ మాట్లాడుతూ నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభలు జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 1200 మందికి పైగా ప్రతినిధులు హాజరుకానున్నారని వెల్లడించారు. అఖిల భారత కిసాన్ సభ 90వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ పోరాటం 90వ వార్షికోత్సవం నేపథ్యంలో ఈ మహాసభలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. గత అనేక సంవత్సరాలుగా, ముఖ్యంగా గత 12 ఏళ్లుగా రైతుల హక్కుల కోసం అఖిల భారత కిసాన్ సభ నిరంతరం పోరాటాల ముందువరుసలో నిలుస్తోందని పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగ పోరాటం, తెభాగా పోరాటం, పున్నప్రా-వాయలార్, వర్లీ పోరాటం వంటి చారిత్రాత్మక ఉద్యమాల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 12 ఏళ్లలోనూ రైతుల సమస్యలపై అఖిల భారత కిసాన్ సభ నిరంతర పోరాటాలు సాగిస్తోందని అన్నారు.ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద రైతు సంఘంగా అఖిల భారత కిసాన్ సభ కొనసాగుతోందని, దేశవ్యాప్తంగా కోటి 58 లక్షల మంది సభ్యులు ఉన్నారని విజ్జు కృష్ణన్ వెల్లడించారు.బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగంపై, భారతీయ రైతులపై కొనసాగిస్తున్న దాడులకు వ్యతిరేకంగా భవిష్యత్తులో చేపట్టాల్సిన పోరాటాల కార్యాచరణను ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. రైతుల హక్కుల పరిరక్షణకు, వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి ఈ మహాసభలు కీలక వేదికగా నిలవనున్నాయని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ 36వ జాతీయ మహాసభలు నవంబర్ 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు వీర తెలంగాణ సాయుధ పోరాట గడ్డ నల్లగొండలో జరగబోతున్నాయి. ఈ మహాసభల సందర్భంగా మొదటి రోజు 15వ తేదీ నాడు లక్ష మంది రైతులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ, వేలాది మంది యువ కార్యకర్తలతో రెడ్ సెట్ వాలంటీర్ల కవాతు జరుగుతదని, అదేవిధంగా మొత్తం తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో వచ్చినటువంటి మార్పులు, టెక్నాలజీ వీటన్నింటిని 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఎగ్జిబిషన్ కూడా ఉంటుంది. అలాగే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉండేటువంటి సాంస్కృతిక అంశాలు, కళారూపాలను ప్రదర్శించే దానికోసం మూడు రోజుల పాటు కల్చరల్ ఫెస్ట్ కూడా నిర్వహించబడుతుంది. మొత్తం ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ప్రతినిధులు ఈ మహాసభలలో పాల్గొనబోతున్నారు.మొత్తం భారతదేశవ్యాప్తంగా గత మూడున్నర సంవత్సరాల కాలంలో జరిగినటువంటి పోరాటాలు, సాధించినటువంటి విజయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి వ్యవసాయ రంగ విధానాల మీద సమగ్రంగా చర్చించి రేపు రాబోయేటువంటి మూడు సంవత్సరాల కాలానికి భవిష్యత్తు కార్యాచరణను కూడా రూపొందించడం జరుగుతుంది. గురు వారం కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం మొత్తం వ్యవసాయ రంగాన్ని బడా కార్పొరేట్ సంస్థలకు, విదేశీ స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే దానికోసం ప్రయత్నం చేస్తుంది. ఒకవైపు ఆత్మనిర్భర్ భారత్ గురించి మాట్లాడుతుంది, అదేవిధంగా స్వదేశీ గురించి మాట్లాడుతుంది. మరోవైపు మన భారతదేశ వ్యవసాయ రంగాన్ని మొత్తం కూడా విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే దానికోసం ఈరోజు స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలతోన జీరో టాక్స్ చేసేసింది, ఇప్పటికే పత్తి మీద చేసేసింది, ఆయిల్ దిగుమతుల మీద ఉన్నటువంటి సుంకాన్ని తీసేసింది. ఇవి పామాయిల్ మీద ఉండేటువంటి సుంకాన్ని 60% సుంకం ఉంది దిగుమతులకు, దాన్ని కూడా తొలగించేటువంటి ప్రయత్నం ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తా ఉంది.ఈరోజు ఈ రకమైనటువంటి ప్రయత్నం చేయడం ద్వారా అమెరికా గాని, బ్రిటన్ గాని, న్యూజిలాండ్ గాని, యూరోపియన్ యూనియన్ గాని, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి గాని ఈ రకమైనటువంటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల భారత వ్యవసాయ రంగాన్ని కూడా పూర్తిగా దెబ్బతీసేటువంటి ప్రయత్నం జరుగుతుంది. దీనిమీద సమగ్రంగా చర్చ చేస్తాం.ఈ సందర్భంగా జరుగుతున్నటువంటి బహిరంగ సభ, సెమినార్లలో మొత్తం దేశవ్యాప్తంగా రైతు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నటువంటి నాయకులు హాజరవుతున్నారు. ప్రదర్శన బహిరంగ సభలో మాజీ పార్లమెంటు సభ్యురాలు, మహిళా నాయకురాలు బృందా కారత్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ దేశ రైతాంగ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలే, అలాగే ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ విజయ్ కృష్ణన్లు కూడా ఈ మహాసభలలో, బహిరంగ సభలలో ప్రసంగించబోతున్నారు .ఈ ప్రదర్శన బహిరంగ సభ మహాసభలకు మొత్తం తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచి హాజరు కావాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఉడుత రవీందర్ ,జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు పరిపూర్ణాచారి భీమగాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో ఉద్యాన పంటల సంరక్షణపై రైతులకు అవగాహన

నీటి పొదుపు, డ్రిప్ ఇరిగేషన్‌తో పంటలకు సమర్థవంతంగా నీటి సరఫరా

మల్చింగ్ విధానాన్ని ప్రోత్సహించేందుకు ఎకరానికి రూ.8,000 సబ్సిడీ

లోకల్ గైడ్/ సంగారెడ్డి : తక్కువ వర్షపాతం నమోదవుతున్న ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఉద్యాన పంటలను సంరక్షించుకోవడం, నీరు మరియు ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కోహిర్ మండలం వెంకటాపూర్ రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్యంగా ఆయిల్ పామ్, ఆలు పంటలు సాగు చేస్తున్న రైతులకు పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ, పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకొని, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.పంటల సాగులో మల్చింగ్ విధానాన్ని అవలంబించడం ద్వారా నేలలో తేమను కాపాడుకోవడంతో పాటు పంటల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు కల్పించవచ్చని వివరించారు. మల్చింగ్ విధానాన్ని ప్రోత్సహించేందుకు అర్హులైన రైతులకు ఎకరానికి రూ.8,000 చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా కూరగాయల నారును సబ్సిడీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జహీరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు వైద్యనాథ్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నీటి యాజమాన్యంతో పాటు ఎరువుల యాజమాన్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారులు సూచించే పంటల వారీ సలహాలను పాటిస్తూ, పంట అవసరాలకు అనుగుణంగా నీరు, ఎరువులను వినియోగించుకోవాలని, తక్కువ వర్షపాతం కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారులు పండరి, కోహిర్ ఉద్యాన శాఖ అధికారి సునీత, వ్యవసాయ అధికారి నవీన్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, జహీరాబాద్ ఉద్యాన విస్తరణ అధికారులు విట్టల్, రవీందర్, శైలజ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, ఇతర సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-- సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు

ఆమనగల్లు, అక్టోబర్ 29 (లోకల్ గైడ్): ఆమనగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకోవడంతో పాటు, వివిధ రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సమయపాలన పాటించాలని, రోగులకు సకాలంలో తగిన చికిత్స అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, సమయపాలన పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ ఊర్మిళ, అక్రమ్ డీపీఓ, తిరుపతిరెడ్డి, వేణు, చంద్రశేఖర్‌రెడ్డి, రాణి, శ్రీను, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. (లోకల్ గైడ్ 29అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కేంద్రం లో గాంధారి మండలంలో పర్యటించిన షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గాంధారి: గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారి హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సూచించారు. గురువారం గాంధారి మండలంలో పర్యటించిన ఆయన సేవాలాల్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లోని సమస్యలు, తండాల అభివృద్ధి, గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం వివిధ తండాల్లో పర్యటించి, స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు. గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, డీపీఓ మురళి, సీఈఓ చందర్ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, తహసీల్దార్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ.. పోరాటాలకు సన్నద్ధమవుదాం!

సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి--కామేపల్లి సంయుక్త మండల కమిటీ పిలుపు.. నవంబర్ 1 నుంచి 7 వరకు గ్రామగ్రామాన వర్ధంతి సభలు

కారేపల్లి, అక్టోబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్) : భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సీవై పుల్లయ్య పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు కారేపల్లి--కామేపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించే అమరవీరుల వర్ధంతి సభలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బుధవారం సత్తిరెడ్డి అన్న అధ్యక్షతన జరిగిన సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కారేపల్లి--కామేపల్లి సంయుక్త మండల కమిటీ సమావేశంలో పుల్లయ్య మాట్లాడారు. గ్రామాల్లోని అమరవీరుల స్థూపాల వద్ద ఎర్రజెండాలు ఎగురవేసి, ఘనంగా నివాళులర్పించాలని, ప్రజా ప్రదర్శనలు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ధరల భారాన్ని తగ్గించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలను పెంచి సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నాయని పుల్లయ్య విమర్శించారు. రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని డిమాండ్ చేశారు.

రైతులను ఆదుకోవాలి

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడి, నీరందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులైన పేదలకు అన్యాయం జరగకుండా చూడాలని, ఇళ్ల కమిటీలను పునర్వ్యవస్థీకరించి సర్పంచులకు తగిన అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు.

ఓటు హక్కును పరిరక్షించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ఓటర్ల జాబితా నుంచి తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని పుల్లయ్య డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉపాధి కూలీ రూ.750కు పెంచాలి

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రోజువారీ కూలీని రూ.750కు పెంచడంతో పాటు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోలేటి నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యుడు గూగులోతు తేజ నాయక్, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎస్.వి. రాకేష్, సక్రు, బాలు, శ్రీను, రంగయ్య, సరోజిని, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

కామారెడ్డి జిల్లాలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

ప్రజలకు జిల్లా కేంద్రంలోనే మెరుగైన

ఆధార్ సేవలు లిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రం హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయానికి అనుబంధంగా పనిచేస్తుందని, ప్రజలకు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవరణలతో పాటు ఇతర ఆధార్ సంబంధిత సేవలను సులభంగా అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న 14 జిల్లాల్లో కామారెడ్డి 12వ జిల్లాగా నిలిచిందని తెలిపారు. సాధారణ ఆధార్ కేంద్రాలతో పోలిస్తే ఈ కేంద్రంలో మరిన్ని ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. ఆధార్‌కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం, నిలిపివేయబడిన ఆధార్ నంబర్లకు సంబంధించిన సమస్యల పరిష్కార ప్రక్రియ వంటి సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. గతంలో ఆధార్‌కు సంబంధించిన కొన్ని ప్రత్యేక సేవలు పొందేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా ఆధార్ సేవలు అందించేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ తరఫున ప్రత్యేక అధికారి కూడా ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ సంబంధిత సమస్యల పరిష్కారంలో ఈ కేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెబ్సీబా రాణి, ఈడియం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల జీవనోపాధికి ప్రాధాన్యం.. యూసీడీ, మెప్మా

కార్యక్రమాలపై సిఎంసి కమిషనర్ సమీక్ష

డిసెంబర్ 31లోగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించాలి

బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

సైబరాబాద్, అక్టోబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో యూసీడీ, మెప్మా విభాగం ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలపై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (యూసీడీ), జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, మహిళల ఉపాధి, బ్యాంకు రుణ అనుసంధానం, పాఠశాల యూనిఫామ్‌ల కుట్టు, పీఎం స్వనిధి, వీధి వ్యాపారుల సంక్షేమం, నిరాశ్రయుల కు ఆశ్రయం, నైపుణ్య శిక్షణ తదితర అంశాలపై సమీక్షించారు. సీఎంసీ పరిధిలో 10 వేల స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, ప్రతి సర్కిల్‌లో టౌన్ వెండింగ్ కమిటీ ఏర్పాటు, అర్హులైన వీధి వ్యాపారులకు తగిన విక్రయ ప్రాంతాల కల్పనపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రతి సర్కిల్‌లో ఆశ్రయ వసతులను మెరుగుపరచాలని, మహిళలు, చిన్నారులు సహా బలహీన వర్గాల రక్షణకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ 31లోగా అన్ని సర్కిల్ కార్యాలయాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించాలని ఆదేశించారు. చీరల పంపిణీ వివరాలను సర్కిల్‌వారీగా నమోదు చేసి పారదర్శకంగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. "యునిసెఫ్ సహకారంతో బాలలకు అనుకూలమైన సైబరాబాద్ నిర్మాణం" యునిసెఫ్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా బాలల అవసరాలు, అభిప్రాయాలను పట్టణ ప్రణాళికలో భాగం చేయాలని కమిషనర్ సూచించారు. సీఎంసీ పరిధిలోని 76 వార్డులకు కనీసం 152 మంది రిసోర్స్ పర్సన్లను గుర్తించి, బాలల సమస్యలు, అవసరాలపై అభిప్రాయ సేకరణ చేపట్టాలని ఆదేశించారు. నవంబర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, నవంబర్ 20 నుంచి 23 వరకు ప్రతిపాదిత 'లిజనింగ్ టు చిల్డ్రన్' కార్యక్రమం ద్వారా చిన్నారుల అభిప్రాయాలను సేకరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని కార్యక్రమాల అమలుకు సర్కిల్‌వారీ లక్ష్యాలు నిర్దేశించి, నిరంతర పర్యవేక్షణతో అర్హులకు సంక్షేమ ఫలాలు సకాలంలో అందేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భరోసా..
అభివృద్ధికి నిధుల కొరత రానివ్వను!

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి..

మాణిక్యారం క్లస్టర్ సమీక్షలో ఎమ్మెల్యే పిలుపు

కారేపల్లి , అక్టోబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్) : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం సింగరేణి మండలం మొట్లగూడెంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో మాణిక్యారం క్లస్టర్ పరిధిలోని 10 గ్రామపంచాయతీల సర్పంచులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అధికారులు తమ శాఖల పరిధిలోని సమస్యలు, చేపట్టాల్సిన పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ఎప్పటికప్పుడు తనకు పంపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర గౌరవంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బి. పద్మ, తహసీల్దార్ ఓ. వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సర్పంచులు సుజాత, పెంటయ్య, మంగ, రంజిత్, హీరాలాల్, టోనీ, హేమలత, భద్రం, ఎల్లయ్య, మాజీ ఎంపీపీ మంజుల, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వికలత్వ
నిర్ధారణ కేంద్రం, క్యాన్సర్ వార్డుల ఆకస్మిక తనిఖీ

లోకల్ గైడ్,(వికారాబాద్, జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 29: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని వికలత్వ నిర్ధారణ కేంద్రం మరియు క్యాన్సర్ వార్డులను జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. ముందుగా వికలత్వ నిర్ధారణ కేంద్రంలో దివ్యాంగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, నిర్ధారణ ప్రక్రియ మరియు వారికి అందుతున్న సేవల వివరాలను సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సేవలు సకాలంలో అందేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం క్యాన్సర్ వార్డును సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. వార్డులో అందుబాటులో ఉన్న వసతులు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, వారికి మరింత మెరుగైన వైద్యంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వైద్యులు, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం కోసం వచ్చే నిరుపేద రోగులకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు, వైద్య సిబ్బంది పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శుభోద్, ఈఈ ఉమేష్, ఇతర వైద్యులు, సంబంధిత అధికారులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ మౌలిక వసతుల పనుల్లో వేగం పెంచాలి

నాణ్యమైన, నిరంతర సరఫరాయే

లక్ష్యంగా ముందుకు సాగాలి

అశ్వారావుపేట ప్రాంతంలో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ

కర్నాటి వరుణ్ రెడ్డి విస్తృత పర్యటన

నూతన సబ్‌స్టేషన్లు, డివిజన్ భవన స్థల పరిశీలన

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో ప్రత్యేక భేటీ

లోకల్ గైడ్ : అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసి, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్‌ను అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన అశ్వారావుపేట ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి, వివిధ సబ్‌స్టేషన్లను, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ప్రతిపాదనలు, సర్వేలు, టెండర్ ప్రక్రియల్లో ఎక్కడా జాప్యం జరగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

నిర్మాణ పనులపై ప్రత్యేక శ్రద్ధ

నందమూరి కాలనీ సబ్‌స్టేషన్: అశ్వారావుపేట-2 పరిధిలోని నందమూరి కాలనీలో శరవేగంగా నిర్మిస్తున్న 220/132 కేవీ, 33/11 కేవీ నూతన సబ్‌స్టేషన్ పనులను ఆయన పరిశీలించారు. స్థానిక అవసరాలకు ఇది అత్యంత కీలకమని పేర్కొంటూ, త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

సరఫరా వ్యవస్థ పటిష్టం

అశ్వారావుపేట 220/132 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టం చేసే పనులతో పాటు అదనపు 33 కేవీ సరఫరా కొనసాగింపుపై కీలక సూచనలు చేశారు. అలాగే 33/11 కేవీ నారాయణపురం సబ్‌స్టేషన్ పనితీరును పరిశీలించారు.

ఆసుపాక నుంచి సరఫరా ఆసుపాక 400/220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి చేపట్టే 33 కేవీ సరఫరా పనులను సమీక్షించి, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పనులను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలన్నారు.

నూతన డివిజన్ కార్యాలయం అశ్వారావుపేటలో దాదాపు 17 గుంటల విస్తీర్ణంలో ప్రతిపాదించిన నూతన డివిజన్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించి, టెండర్ ప్రక్రియను త్వరితగతిన ముగించి నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.

ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో సమీక్ష

పర్యటనలో భాగంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో సీఎండీ భేటీ అయ్యారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారం, నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, భవన నిర్మాణాలు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. భవిష్యత్ డిమాండ్‌కు తగినట్లుగా వ్యవస్థను ఆధునీకరించేందుకు సంస్థ కట్టుబడి ఉందని సీఎండీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జి. మహేందర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ భద్రాద్రి కొత్తగూడెం, జె.భద్రు పవార్, డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ పాల్వంచ, బి. వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజనీర్ ఎంఆర్‌టీ & కన్‌స్ట్రక్షన్, వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్, బి. వెంకటరత్నం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ అశ్వారావుపేట, జె రాంబాబు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎంఆర్‌టీ, కె. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ వినాయకపురం తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం,
ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

అభివృద్ధి నిధులపై ప్రతి శాఖ అధికారులు

అవగాహన కల్పించాలి.

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలకు ప్రత్యేక అభివృద్ధి నిధులపై అవగాహన కల్పించి ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చూడాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, సంపద పెంపునకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.గురువారం ఆయన నల్లగొండ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల ప్రత్యేక అభివృద్ధి నిధుల (ఎస్సీ ఎస్‌డీఎఫ్) వినియోగం, అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ,జిల్లాలో ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో చేపట్టే పనులు, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలపై ఆయా వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి శాఖ తమ పరిధిలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అర్హులైన లబ్ధిదారులకు తెలియజేయాలని , నిధుల వినియోగం కేవలం ఖర్చులకే పరిమితం కాకుండా, ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని స్పష్టం చేశారు.ఈ వర్గాల అభివృద్ధిపై ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహించి, చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఎస్సీ అభివృద్ధి నిధుల కేటాయింపు, వినియోగం, అమలవుతున్న కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రతినిధులు, సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా వర్గాల అభివృద్ధిపై చర్చించారని వేముల వీరేశం తెలిపారు. ఈ వర్గాలకు ప్రభుత్వ పథకాల ద్వారా మరింత ప్రయోజనం కల్పించాల్సిన అవసరాన్ని ప్రజాప్రతినిధులు, సభ్యులు సమావేశంలో ప్రస్తావించారని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం పెరగాలని, ఆయా వర్గాల ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై సరైన అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారని, ఎస్సీ అభివృద్ధి నిధులకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేస్తూ, వాటిని అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ,ఈ వర్గాల ఆదాయం, ఆస్తులు, జీవన ప్రమాణాలు పెరిగేలా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, తెలంగాణకు దేశవ్యాప్తంగా మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తూనే ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని వేముల వీరేశం తెలిపారు. ఈ దిశగా యంగ్ ఇండియా స్కూళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుతో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మొదట నియోజకవర్గానికి ఒక పాఠశాల ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి, ప్రతి మండలానికి ఒక పాఠశాల ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్య, వైద్య రంగాల్లో మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వస్తే ఆయా వర్గాల సామాజిక అభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో భూగర్భ జలమట్టాలు తగ్గుతున్నాయని, కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ఇలాంటి సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని , 1951 నుంచి 2025 వరకు అనేకసార్లు కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రస్తుత పరిస్థితుల్లో నీటి వినియోగం, వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చూడటంతోపాటు, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు అవసరమని అన్నారు. ధాన్యం మార్కెట్లకు చేరకముందే కొందరు వ్యాపారులు రైతుల పొలాల వద్ద కొనుగోలు చేస్తున్న పరిస్థితులను ప్రస్తావిస్తూ, రైతులకు నష్టం కలగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఇరిగేషన్, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం తదితర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని , వాతావరణ మార్పుల ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికలు రూపొందించాలని కోరారు.ఈ సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వివిధ అంశాలపై ప్రభుత్వ విప్ కు వివరాలను తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ డిడి శశికళ, జిల్లా అధికారులు హాజరయ్యారు.

రూత్ సంకల్పం ఎందరికో స్ఫూర్తిదాయకం :
హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

వివక్షను జయించి ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ఎండీ పూర్తిచేసిన

దేశంలోనే తొలి ట్రాన్స్ మహిళగా ఘనత

పేదరికం నుంచి వైద్యరంగంలో చరిత్ర సృష్టించిన రూత్ జాన్ పాల్

ఖమ్మం : లోకల్ గైడ్ : పేదరికం , సామాజిక వివక్షను అధిగమించి వైద్యరంగంలో అరుదైన ఘనత సాధించిన ఖమ్మం నగరం రమణగుట్టకు చెందిన డాక్టర్ కొయ్యల రూత్ జాన్ పాల్ జీవన ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఐపీఎస్ కొనియాడారు . 58వ డివిజన్‌కు చెందిన రూత్ జాన్ పాల్ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి , ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ పట్టుదలతో చదువుకుని ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ఎండీ పూర్తి చేయడం అభినందనీయమన్నారు . దేశంలోనే ఈ ఘనత సాధించిన తొలి ట్రాన్స్ మహిళగా ఆమె నిలిచారని పేర్కొన్నారు . ఒకప్పుడు వ్యవసాయ కూలీగా పనిచేస్తూ వివక్షను ఎదుర్కొన్న ఆమె , న్యాయపోరాటం చేస్తూ తన లక్ష్యాన్ని చేరుకోవడం అసాధారణ విజయమన్నారు . ప్రస్తుతం సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రి అత్యవసర విభాగంలో వైద్యురాలిగా సేవలందిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారని తెలిపారు . అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఆత్మవిశ్వాసం , పట్టుదలతో ముందుకు సాగితే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని రూత్ జాన్ పాల్ నిరూపించారని సజ్జనార్ ప్రశంసించారు . ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని , మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు .

గజులరామారం సర్కిల్‌లో అభివృద్ధి
పనులను పరిశీలించిన..సిఎంసి కమిషనర్

పెండింగ్ పనులు వేగవంతం చేయాలి.. విద్యుత్ స్తంభాల

మార్పిడి, ఆక్రమణల తొలగింపునకు ఆదేశాలు

సైబరాబాద్, అక్టోబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని గజులరామారం సర్కిల్‌లో కొనసాగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ గురువారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో పాటు ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు. మల్లారెడ్డి ఆసుపత్రి నుంచి పెద్ద చెరువు వరకు కొనసాగుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గజులరామారం జంక్షన్ నుంచి మహదేవపురం జంక్షన్ వరకు ప్రతిపాదిత రహదారి విస్తరణకు సంబంధించి విద్యుత్ స్తంభాల మార్పిడిని త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. అల్విన్ కాలనీలోని మహదేవపురం జంక్షన్ నుంచి సిఖ్ బస్తీ వరకు జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. రహదారి మార్గంలో ఉన్న ఆక్రమణలను గుర్తించి తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు.

విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన సదస్సు

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 29 (లోకల్ గైడ్) : రైతులు నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో నాబార్డ్ (నాబార్డ్) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉమ్మడి సౌజన్యంతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీ ఏ సి స్) ద్వారా నాణ్యమైన విత్తన ఉత్పత్తిపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (పెద్దపల్లి) శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డాక్టర్ ఓదెల సంపత్ హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘాల ద్వారా శాస్త్రీయ పద్ధతుల్లో నాణ్యమైన విత్తనోత్పత్తి చేపడితే రైతులకు మంచి రాబడి లభిస్తుందని, నాణ్యమైన విత్తనమే నాణ్యమైన దిగుబడికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ (పీ ఏ సి స్) డైరెక్టర్ బండ గోపాల్, ప్యాక్స్ కార్యదర్శి బూరుగు సంతోష్ కుమార్ , సంఘ సిబ్బంది శ్యామ్, రాజులతో పాటు రైతులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి, అనాథల ఆశాదీపం

– రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్

రాధాకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కొండంత అండ

కడ్తాల్ అక్టోబర్ 29 లోకల్ గైడ్ : నిరుపేదల సేవలోనే పరమార్థాన్ని వెతుక్కుంటూ, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. కడ్తాల్ మండలం, రేఖ్య తండా గ్రామ పంచాయతీకి చెందిన జర్పుల శాంతి - దాస్య దంపతుల కుమార్తె మంజుల వివాహ మహోత్సవానికి ఆయన నేతృత్వంలోని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదనే ఉద్దేశంతో, బాధిత కుటుంబానికి జర్పుల దశరథ్ నాయక్ స్వయంగా రూ. 21,000 నగదు ఆర్థిక సహాయంతో పాటు, పెళ్లి కుమార్తెకు పట్టు చీరను బహూకరించారు. కష్టాల్లో ఉన్న గిరిజన కుటుంబానికి వారు అడగకుండానే స్పందించి, పెద్ద దిక్కుగా నిలిచి సాయం అందించడం పట్ల స్థానికులు ఆయనపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ "నిరుపేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, గిరిజనుల హక్కుల సాధన కోసం రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కట్టుబడి ఉంటుందన్నారు. సమాజంలో ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల అధైర్యపడకూడదన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహ గౌడ్, ప్రియా రమేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, శ్వేత భూనాథ్, ఉప సర్పంచ్ దేవు నాయక్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాములు, కోట్యా, కృష్ణయ్య, హనుమ, చందు, శీను, మల్లేష్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

20వ వార్డులో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

పోడుచెట్టు గల్లీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ శుభ్రం

డ్రైనేజీ వ్యర్థాలను తొలగించిన కౌన్సిలర్ గోపాల్

(లోకల్ గైడ్ షాద్ నగర్) : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు పోడుచెట్టు గల్లీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ జామ్ కావడంతో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. స్పందించిన వార్డు కౌన్సిలర్ పినమోని గోపాల్ మున్సిపల్ సిబ్బంది సహకారంతో డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. మురుగునీరు సాఫీగా ప్రవహించేందుకు చర్యలు చేపట్టారు. డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో సమస్యను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. పారిశుధ్య సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపడతామని కౌన్సిలర్ తెలిపారు. వార్డులోని సమస్యలను గుర్తించి మున్సిపల్ అధికారుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీల్లో చెత్తాచెదారం వేయకుండా ప్రజలు సహకరించాలని సూచించారు. డ్రైనేజీ సమస్యపై స్పందించి వ్యర్థాలను తొలగించడంతో స్థానికులు ఊరట చెందారు.

ఆమనగల్లు 9వ వార్డులో డ్రైనేజీ పనులకు శ్రీకారం

అభివృద్ధి పనులకు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరు

లోకల్ గైడ్ఆమనగల్లు అక్టోబర్ 29 : ఆమనగల్లు మున్సిపాలిటీలోని 9వ వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. వార్డులోని వెంకటగిరి కాలనీలో డ్రైనేజీ పనులను వార్డు కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ డ్రైనేజీ పనులు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మురుగునీటి సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు, పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టారు. డ్రైనేజీ పనులు పూర్తయితే కాలనీవాసులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్ మాట్లాడుతూ, 9వ వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, ఏఈ నరేష్, వార్డు అధికారి రమేష్, కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజీ, ఖాదర్, వెంకటగిరి కాలనీ వాసులు మల్లేష్, కొంరెడ్డి యాదగిరి, గోలి శ్రీను, శ్రీను, సైదులు, రాజు, నాగరాజు, బ్రహ్మం, ఏలే శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సిఐ కి శుభాకాంక్షలు తెలిపిన కంచర కుంట్ల కాలనీవాసులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 29 (లోకల్ గైడ్): చౌటుప్పల్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దేవి రెడ్డి సతీష్ రెడ్డిని పట్టణ కేంద్రంలోని కంచర కుంట్ల కాలనీవాసులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కోనేటి నరసింహ, చెరుకు వెంకటేష్, కంచర కుంట్ల శశిధర్ రెడ్డి, అప్పిడి కృష్ణారెడ్డి, రాపోలు లక్ష్మీనారాయణ ,బోడ హరికిషన్, వెంకట్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

"ప్రజాస్వామ్య అవగాహన, యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు మై భారత్ ఆధ్వర్యంలో యువ సంవాద్"

లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ (మై భారత్), వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అక్టోబర్ 29, 2026న వికారాబాద్‌లోని శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాల (ఎస్ఏపీ కళాశాల)లో యువ సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువతలో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించడం, ప్రజాస్వామ్య ప్రక్రియల్లో చైతన్యవంతమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, దేశ నిర్మాణంలో యువత పాత్రను వివరించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు. వికసిత్ భారత్ యువ సంవాద్ దేశవ్యాప్తంగా అక్టోబర్ 26 నుంచి నవంబర్ 5, 2026 వరకు 500 విశ్వవిద్యాలయాలు, కళాశాలలు మరియు విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యువ సంవాద్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శ్రీ బి. నర్సింహులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే మేరా యువ భారత్ వికారాబాద్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుట్కర్, యువ ఐకాన్ శ్రీ ఆర్. రాకేష్ పాల్గొన్నారు. బాధ్యతాయుతమైన పౌరసత్వమే ధ్యేయం ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీ బి. నర్సింహులు మాట్లాడుతూ... యువత అభివృద్ధిలో క్రీడలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పౌరసత్వం ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. మై భారత్ ద్వారా యువత నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, దేశ నిర్మాణ కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయని వివరించారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మేరా యువ భారత్ వికారాబాద్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ జ్ఞానేశ్వర్ బసుట్కర్ మాట్లాడుతూ... మై భారత్ కార్యక్రమ లక్ష్యాలు, యువతకు అందుబాటులో ఉన్న వివిధ అవకాశాల గురించి విద్యార్థులకు

వివరించారు. మై భారత్ పోర్టల్‌లో యువత నమోదు చేసుకునే విధానాన్ని, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, అనుభవపూర్వక అభ్యాస కార్యక్రమాలు, యువజన అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలను వివరించారు. యువత తమ ప్రతిభ, ఆలోచనలు, శక్తిసామర్థ్యాలను సమాజాభివృద్ధికి వినియోగించుకోవాలని, వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్య సాధనలో చురుకైన పాత్ర పోషించాలని ప్రోత్సహించారు. విద్యార్థులతో ముఖాముఖి చర్చ ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా విద్యార్థులు, ముఖ్య అతిథి మధ్య ముఖాముఖి చర్చ నిర్వహించారు. పాలనలో యువత భాగసా ్వమ్యం, పౌర బాధ్యతలు, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత పాత్ర వంటి అంశాలపై విద్యార్థులు ప్రశ్నలు అడిగి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రశ్నలకు స్పందించిన శ్రీ బి. నర్సింహులు ప్రజాస్వామ్య వ్యవస్థలపై అవగాహన పెంపొందించుకోవడం, సమకాలీన ప్రజా సమస్యలపై సమాచారాన్ని తెలుసుకోవడం, వాస్తవాల ఆధారంగా స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. యువత తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తపరచాలని, నిర్మాణాత్మక ప్రశ్నలు అడగాలని, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలనకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు.వాలంటీర్ల విశేష కృషి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో మై భారత్

వాలంటీర్లు శ్రీ డి. శ్రీశైలం, శ్రీ కె. రవి, శ్రీ సాయివర్ధన్ రెడ్డి, శ్రీ మహిపాల్ రెడ్డి మరియు శ్రీ పాల ప్రవీణ్ విశేష కృషి చేశారు. యువతను సమీకరించడం, కార్యక్రమ ఏర్పాట్లు, సమన్వయం, కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో వారు చురుకైన పాత్ర పోషించారు. వారి సేవలు మై భారత్ ప్రోత్సహిస్తున్న స్వచ్ఛంద సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచాయి. లోక్‌తాంత్రిక్ ప్రతిజ్ఞ కార్యక్రమం ముగింపులో పాల్గొన్న విద్యార్థులు, యువత లోక్‌తాంత్రిక్ ప్రతిజ్ఞ (ప్రజాస్వామ్య ప్రతిజ్ఞ) చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం, బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించడం, ప్రజాస్వామ్య ప్రక్రియల్లో చైతన్యవంతంగా పాల్గొనడం పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. అనంతరం ఎస్ఏపీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. రామచంద్రయ్య వందన సమర్పణ చేయడంతో కార్యక్రమం ముగిసింది. యువ సంవాద్ కార్యక్రమం ద్వారా యువతకు ప్రజాస్వామ్య వ్యవస్థలపై మరింత అవగాహన కల్పించడంతో పాటు దేశాభివృద్ధిలో వారి క్రియాశీలక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. యువశక్తిని దేశ నిర్మాణంలో ప్రధాన భాగస్వామిగా తీర్చిదిద్దుతూ, వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్య సాధనకు యువత ఆలోచనలు, ఆశయాలు, బాధ్యతలను కార్యరూపంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.అన్నారు.

తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్

కడ్తాల్, అక్టోబర్ 29 - లోకల్ గైడ్ :బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోవడానికి తన వంతుగా ఫీజులను నామినల్ చేస్తున్న వ్యక్తి కసిరెడ్డి నారాయణ రెడ్డి. ఎమ్మెల్యే రాజకీయ భవిష్యత్తును నిర్ణయించేది ప్రజలే తప్ప వ్యక్తులు కాదు అని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ - కల్వకుర్తి నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని ఉద్దేశించి తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కసిరెడ్డి నారాయణ రెడ్డికి ఇవే చివరి ఎన్నికలు, నీ పదవి ఇంకా రెండేళ్లే మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటున్న సంస్థలను మూసివేయాలని అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఒక ప్రజాప్రతినిధి రాజకీయ భవిష్యత్తును ముందుగానే నిర్ణయించినట్లు మాట్లాడటం సరికాదన్నారు. ఎవరిని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయిస్తారు అని అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి విద్యారంగంలో బ్రిలియంట్ విద్యాసంస్థల ద్వారా అనేక మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఫీజులతో విద్యావకాశాలు కల్పిస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ జరగని స్థాయిలో ఈ మూడేళ్లలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధి పనులు జరిగాయని, నియోజకవర్గ అభివృద్ధిని, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే కానీ ప్రజాతీర్పును ముందుగానే ప్రకటించినట్లు మాట్లాడటం సరైన పద్ధతి కాదని, తీన్మార్ మల్లన్న తన వ్యాఖ్యలను పునఃపరిశీలించి, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, గంజి చంద్రశేఖర్, బోసు లక్ష్మణ్, నీలం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత సైబర్ నేరాలపై అవగాహన

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 29 (లోకల్ గైడ్) : చౌటుప్పల మండల పరిధిలోని జై కేసారం పాఠశాలలో మహిళల భద్రత సైబర్ నేరాలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చౌటుప్పల్ టౌన్ ఇన్స్పెక్టర్ డి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు మహిళల భద్రత షీ టీం పనితీరును విద్యార్థులకు వివరించారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు ఆకర్షణకు, గురై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదివి విద్య నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు స్మార్ట్ ఫోన్ ల వినియోగం పెరిగిపోవడంతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని మోసగా ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే దీనిపై అవగాహన పెంచుకోవడం తో పాటు తమకు తెలిసిన వారందరికీ వివరించాలన్నారు ఫేక్ మ్యాట్రి మోనీ, ఓఎల్ఎక్స్ లో వాహనాలు లాటరీ, లోన్స్ తో పాటు వ్యక్తిగత పిన్ నెంబర్లు ఓటిపి లు చెప్పడం వలన అడ్డంగా దోచుకుంటున్నారని వ్యక్తిగత సమాచారాన్ని గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పకూడదని విద్యార్థులు ఉద్దేశించి అన్నారు.కార్యక్రమం లో విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి:

మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్

లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : పట్టభద్రుల శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని వికారాబాద్ మాజీ శాసనసభ్యులు, డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు. భారతీయ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో వికారాబాద్, పరిగి ప్రాంతాలకు చెందిన ఉన్నత చదువులు చదివిన వైద్యులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ... పట్టభద్రుల ఎన్నికల ప్రాముఖ్యతను వివరించారు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటు వేసినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ క్రొత్తగా ఓటరు నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో అత్యంత బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న వైద్యులు ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మాజీ శాసనసభ్యులు చేసిన ఈ విజ్ఞప్తికి సమావేశంలో పాల్గొన్న వైద్యులందరూ సానుకూలంగా స్పందించారు. ఓటరు నమోదుకు కావలసిన తమ సంబంధిత పత్రాలను ఆయనకు అందజేశారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడూ ఓటు హక్కు పొందేలా చూసేందుకు ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఎల్‌నినో ప్రకృతి విపత్తు.. రాజకీయాలకు ముడిపెట్టొద్దు! ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ప్రతిపక్షాల విమర్శలపై ఎమ్మెల్యే ఆగ్రహం..

కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవాలి

కారేపల్లి, అక్టోబర్ 29 (లోకల్ గైడ్ న్యూస్): ప్రపంచవ్యాప్తంగా పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే ప్రకృతి పరిణామాల ప్రభావంతో వర్షాలు తగ్గి కరువు పరిస్థితులు నెలకొంటుంటే, ఎల్‌నినో ప్రభావాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి ముడిపెట్టి విమర్శలు చేయడం సరికాదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎల్‌నినోను కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిందంటూ ప్రతిపక్ష నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. ప్రకృతి వైపరీత్యాలను ఏ ప్రభుత్వం సృష్టించలేదనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తించాలని హితవు పలికారు. రాజకీయ దురుద్దేశంతో ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు అవసరమైన సూచనలు అందించడం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కోరారు.

రాజేంద్రనగర్‌లో మెగా రక్తదాన శిబిరం

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా లార్డ్స్ కళాశాలలో రక్తదానం

300 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయం: డీసీపీ శ్రీనివాస్

గండిపేట, అక్టోబర్ 29 (లోకల్ గైడ్) : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లార్డ్స్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కళాశాల యాజమాన్యం, విద్యార్థుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులతో పాటు రాజేంద్రనగర్, అత్తాపూర్ పోలీసులు, మీడియా ప్రతినిధులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, కళాశాల యాజమాన్యం సహకారంతో సుమారు 300 మంది విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, రక్తాన్ని కృత్రిమంగా ఉత్పత్తి చేయలేమని, ఒకరు రక్తదానం చేయడం ద్వారానే అవసరమైన వారికి రక్తం అందుతుందని పేర్కొన్నారు. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించుకుని, అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు.అనంతరం రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగంతో వాహనాలు నడపకూడదని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదకరమని, తల్లిదండ్రులు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.పోలీసులు ధర్మం, చట్టాన్ని దృష్టిలో ఉంచుకుని విధులు నిర్వహిస్తారని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా యువతలో సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించడంతో పాటు రక్తదానంపై అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499